ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 04 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 62
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## ఇంటర్ పరీక్షలకు గ్రేస్‌టైమ్

ఇంటర్ బోర్డ్ కీలక ప్రకటన

ఈనెల 5నుంచి పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్,ఫిబ్రవరి3(సాక్ష్యం): రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. సుమారు పది లక్షల మంది విద్యార్థులు రాయనున్న ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మిగతా 2 లో..




## 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే

తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం

ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సులపై స్పష్టత

రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ

హైదరాబాద్,ఫిబ్రవరి3(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం

మిగతా 2 లో..

# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

### కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఏపి

- తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సిఎం రేవంత్ భేటీ
- పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ

"తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తరువాతే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉ పసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది."

- రేవంత్ రెడ్డి, సీఎం



న్యూఢిల్లీ,మార్చి3(సాక్ష్యం): కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు

మిగతా 2 లో..

# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

- ఆనోరా మూవీకి అవార్డులు పంట
- అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక



లాస్‌ఏంజిల్స్,మార్చి3(సాక్ష్యం): యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు.

మిగతా 2 లో..

## హైదరాబాద్-శ్రీశైలం-నంద్యాల మధ్య ఎలివేటెడ్ కారిడార్

కొత్తగా అందుబాటులోకి రానున్న ఎలివేటెడ్ కారిడార్

కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్,ఫిబ్రవరి3(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ హైవే తర్వాత ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు

మిగతా 3 లో..


# ఆర్‌వీయూఎన్‌ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

### 1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి సాక్ష్యం న్యూస్ ) 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉ ప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్

మిగతా 2 లో..



# ప్రమాదంలో ప్రపంచ ప్రజాస్వామ్యం

- ఆసియా దేశాల్లో బలహీనంగా ప్రజాస్వామ్యం
- అట్టడుగు స్థానంలో ఆఫ్ఘనిస్తాన్
- ఇండెక్స్‌లో కేవలం 0.25 పాయింట్ల మాత్రమే
- మొదటి ర్యాంకులో కొనసాగుతున్న నార్వే
- ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ వెల్లడి

ప్రపంచంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. "ది ఎకనమిస్ట్" కు చెందిన ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రతియేటా ఈ సంస్థ ప్రపంచంలోని 150కి పైగా దేశాల్లో వివిధ విధానాలను అనుసరించి ఆయా దేశాల్లో ఉన్న ప్రజాస్వామ్యాన్ని కొలిచి ర్యాంకులు ప్రకటిస్తోంది. 2006 నుంచి కొనసాగిస్తున్న ర్యాంకులు ప్రకటిస్తున్న ఈ సంస్థ గత ఏడాది 167 దేశాల్లో ప్రజాస్వామ్యాన్ని కొలిచి "డెమోక్రసీ ఇండెక్స్ 2024" జాబితా రూపొందించింది. సున్నా నుంచి 10 వరకు స్కోర్ పెట్టి అత్యధిక స్కోర్ సాధించిన దేశాలకు ఉత్తమ ప్రజాస్వామ్యం కల్గిన దేశాలుగా టాప్ ర్యాంక్ ఇచ్చింది.

న్యూఢిల్లీ,మార్చి3(సాక్ష్యం) గత 16 ఏళ్లుగా మొదటి ర్యాంకులో కొనసాగుతున్న నార్వే ఈసారి కూడా 9.81 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలవగా, ఆ తర్వాతి స్థానంలో న్యూజీలాండ్, స్వీడన్ దేశాలు నిలిచాయి. అలాగే ఇండెక్స్‌లో తక్కువ స్కోర్ చేసిన దేశాలను చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా పేర్కొంది. ఆ జాబితాలో భారత పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ ఉన్నాయి. ఈ దేశాల్లో ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని కూడా ఈ నివేదిక పేర్కొంది. భారత్ పొరుగున ఉన్న మూడు దేశాలతో పాటు ఈ నివేదిక ప్రకారం మయన్మార్ (166), ఉత్తర కొరియా (165), చైనా (145), లావోస్ (160), వియత్నాం (133) వంటి ఇతర ఆసియా దేశాలు కూడా చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా ఇండెక్స్ ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించాయి. ఇండెక్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ కేవలం 0.25 పాయింట్లను మాత్రమే సాధించి అట్టడుగు స్థానంలో నిలిచింది. అంటే 167 దేశాల జాబితాలో ఆ దేశం సాధించిన ర్యాంక్ 167. తాలిబాన్ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు దాదాపుగా కుప్పకూలినందున

## చెత్త నిర్ణయాలతో సంక్షోభంలోకి తెలంగాణ

- కరోనా కన్నా డేంజరస్ వైరస్ కాంగ్రెస్
- సీఎం రేవంత్ తప్పిదాల వల్ల పడిపోయిన వృద్ధిరేటు
- సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్..
- బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు
- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి3(సాక్ష్యం): సీఎం రేవంత్‌రెడ్డి చెత్త నిర్ణయాలతో తెలంగాణ సంక్షోభంలోకి వెళ్లిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

మిగతా 3 లో..

## రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడి

లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్‌ను పట్టుకున్న అధికారులు

నిజామాబాద్, ఫిబ్రవరి3(సాక్ష్యం): రూ. 10 లంచం తీసుకంటూ ఓ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కన సంఘటన నిజామాబాద్‌లో సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని కవితా కాంప్లెక్స్ రెండవ అంతస్తులో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి కి సంబంధించిన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ శ్రీరామరాజు సదరు వ్యక్తి వద్ద నుంచి రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై దాడి చేసి లంచం డబ్బులతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న శ్రీరామరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీలుగా పింగళి శ్రీపాల్ రెడ్డి, మల్క కొమురయ్య విజయం

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు విడుదల



హైదరాబాద్,ఫిబ్రవరి3(సాక్ష్యం): ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీ పోరు ఫలితాలు వెలువడ్డాయి. నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా మల్లా కొమురయ్య గెలుపొందారు. నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో జరిగిన కౌంటింగ్‌లో శ్రీపాల్ రెడ్డి తన ప్రత్యర్థులైన అలుగుబెల్లి నర్సిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిపై విజయం సాధించారు. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాలేదు. దీంతో అధికారులు ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు.

మిగతా 3 లో..

## తెలంగాణలో సీఎం మార్పు తథ్యం

- కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మార్పే దీనికి నిదర్శనం
- బిజెఎల్‌పి నేత ఏలేటి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,మార్చి3(సాక్ష్యం): తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి మారారంటే.. ఇక మారేది ముఖ్యమంత్రేనని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ టీమ్ నుంచి కొత్త ఇంఛార్జిని పెట్టారన్నారు. సోమవారం ఆయన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'సీఎం ఛేంజ్ అనే మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారు. సీఎంను మార్చేందుకు ఆమె గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయం. వనపర్తి సభలో ఆడబిడ్డల

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు !

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారులంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమాన్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల పక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయటపడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్ల తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగా, చట్టసభల సభ్యులుగా నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. విధంగా చట్టాన్ని పటిష్టం చేసి, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరును అడ్డుకట్ట వేయాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకి ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నుకుంటారు.

# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ



మొదటిపేజీ తరువాయి..

సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు



జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనుజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷-డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్మాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్‌నూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

# ఆర్‌వీయూఎన్‌ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

మొదటిపేజీ తరువాయి..

ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు.తెలంగాణ , రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు. వినియోగదారులకు చవకైనా విద్యుత్ ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు



రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల (2%ఞ%800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, మరియు థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు. ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం .సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి , థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుందన్నారు. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టిందన్నారు. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుందన్నారు. రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది.రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది మరియు భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు , తదితరులు,పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు గ్రేస్‌టైమ్

మొదటిపేజీ తరువాయి..

చేసినట్లు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. తొలిసారిగా హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీని సాయంతో ఎగ్జామ్ సెంటర్ ఎక్కడ ఉందో సులభంగా తెలుసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా 1532 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 ఫ్లయింగ్ స్క్వాడ్, 124 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రశ్నా పత్రాలు, ఆన్సర్ షీట్లు జిల్లా కేంద్రాలకు చేరాయని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమన్వయం చేసుకుంటూ పరీక్షల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామన్న తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్లను ఇంటర్ బోర్డ్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు 8.45 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరిన కృష్ణ ఆదిత్య.. ఒకటి, రెండు నిమిషాలు ఆలస్యమైన వారిని సైతం అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్షలు ఈ నెల 5 నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఎగ్జామ్ టైమ్. ఉదయం 8.45 వరకు లోనికి అనుమతిస్తాం. అయితే ఆ తరువాత కూడా అనుమతిస్తాం. 9 గంటలకు వచ్చినా 1,2 నిమిషాలు గ్రేస్ టైమ్ ఇస్తాం. విద్యార్థులు ముందే వస్తే ఓఎంఆర్ షీట్ ప్రశాంతంగా నింపుకోవచ్చు. హడావుడి ఉండదు. అందుకే ముందే పరీక్షా కేంద్రానికి రండని అన్నారు. మార్చి 5న ప్రారంభమయ్యే జూనియర్ ఇంటర్ పరీక్షలు ఈనెల 24న ముగుస్తాయి. అలాగే, సీనియర్ ఇంటర్ పరీక్షలు మార్చి 6 నుంచి మొదలై ఈనెల 25 వరకు జరుగుతాయి.

# 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే

మొదటిపేజీ తరువాయి..

సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజయవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీపడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా



దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది.
ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా



జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టుల్లో టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్‌ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలు ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎలాంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీళ్లు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగామని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టుల్లో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలిమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరామన్నారు. తుమ్మిడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించిన పనులు మొదలు పెట్టనున్నామని చెప్పారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా తెలంగాణ ప్రభుత్వం చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

# ప్రమాదంలో ప్రపంచ ప్రజాస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

2021 నుండి ఆఫ్ఘనిస్తాన్ అత్యల్ప స్థానంలో కొనసాగుతూ వస్తోంది. పౌర హక్కుల అణచివేత, మహిళల విద్య, పని ప్రదేశాల్లో మహిళల భాగస్వామ్యంపై ఆంక్షలు, మీడియా స్వేచ్ఛ లేకపోవడం వంటి అంశాలు ఈ దేశాన్ని అత్యల్ప స్థానంలో నిలబెట్టాయి. డెమొక్రసీ ఇండెక్స్ ర్యాంకులను విడుదల చేయడం మొదలుపెట్టినప్పటి నుంచి పాకిస్తాన్ ర్యాంక్‌ను గమనిస్తే.. 6 స్థానాలు దిగజారింది. ప్రపంచంలోని మొత్తం 167 దేశాల్లో ఆ దేశం 124వ ర్యాంకు సాధించింది. ప్రజాస్వామ్యం విషయంలో అధ్వాన్నమైన పనితీరు ప్రదర్శిస్తున్న టాప్ 10 దేశాల్లో పాకిస్తాన్ ఒకటిగా చేరింది. అంటే ఆ దేశంలో ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని అర్థం. రాజకీయ అస్థిరత, ఎన్నికల ప్రక్రియలో మోసాలు, పాలనలో సైనిక జోక్యం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలపై అణిచివేత, పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పారదర్శకత లేకపోవడం వల్ల ఆ దేశ పరిస్థితి నిరంతరం క్షీణిస్తోంది. జూలై 2024లో దేశంలో ప్రారంభమైన రాజకీయ అస్థిరత అంతమయ్యే సంకేతాలను చూపించకపోవడంతో బంగ్లాదేశ్ 100వ స్థానంలో ఉంది. ప్రధాన మంత్రి షేక్ హసీనా దేశం విడిచి పారిపోవాల్సి వచ్చిన తర్వాత, నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటికీ.. పరిస్థితిలో సానుకూల మార్పులేవీ లేకపోగా ప్రజాస్వామ్య విలువలు మరింత దిగజారాయి. హిందువులపై జరిగిన దాడులు, హింస, ప్రపంచ స్థాయిలో బంగ్లాదేశ్ ప్రతిష్టను దెబ్బతీశాయి. చివరికి ప్రజాస్వామ్య సూచిక 2024 నివేదికలో ఆ దేశ ర్యాంకింగ్‌ను ప్రభావితం చేశాయి. 2023తో పోలిస్తే బంగ్లాదేశ్ 25 పాయింట్లు దిగజారినట్టు తాజా ర్యాంకింగ్ స్పష్టం చేస్తోంది.ఆసియా దేశాల్లో భారత్ మెరుగైన స్థానంలోనే ఉన్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా తయారు చేసిన



జాబితాలో 41వ స్థానంలో నిలించింది. మెరుగైన ర్యాంకింగ్‌తో పాటు ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకుంటూ ముందుకెళ్లే దేశాలను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాకాకుండా ప్రజాస్వామ్య విలువల్లో తేడా వచ్చి ర్యాంకు తగ్గితే.. లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. ప్రస్తుతం భారతదేశం లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల జాబితాలో ఉంది. ఈ నివేదిక భారతదేశంలో ప్రజాస్వామ్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఫ్రాన్స్‌ను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాల జాబితా నుంచి లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల కేటగిరీకి తగ్గించగా, 28వ ర్యాంకు పొందిన అమెరికా కంటే 26 పాయింట్లతో కాస్త మెరుగ్గా ఉంది. ఆసియాలో దక్షిణ కొరియా కూడా సంపూర్ణ ప్రజాస్వామ్య కేటగిరీ నుంచి వైదొలిగి సూచికలో 32వ ర్యాంకును పొందింది. యూరోపియన్ సెంటర్ ఫర్ పాపులిజం స్టడీస్ (%జుజ్బూూ%) ప్రకారం, ఎన్నికలు న్యాయబద్ధంగా, స్వేచ్ఛగా జరిగుతూ, ప్రాథమిక పౌర హక్కులను గౌరవిస్తున్నప్పటికీ.. మీడియా స్వేచ్ఛ లేకపోవడం, రాజకీయ ప్రత్యర్థులను, విమర్శకులను స్వల్పంగా అణచివేయడం వంటి పరిస్థితులు ఉంటే ఆ దేశాలను లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాగే ఈ దేశాల్లో రాజకీయ సంస్కృతి అభివృద్ధి చెందకపోవడం, రాజకీయాల్లో తక్కువ భాగస్వామ్యాన్ని కలిగి ఉండడం, పాలన పనితీరులో సమస్యలు కలిగి ఉండడం వంటివి ప్రజాస్వామ్యం గణనీయమైన లోపాలుగా నివేదిక చెబుతోంది. గత కొన్నేళ్లుగా యుద్ధం చేస్తున్న దేశాల్లో ప్రజాస్వామ్య సూచిక క్షీణించింది. రష్యా %-% ఉక్రెయిన్ మధ్య 2022 నుంచి యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రష్యా డెమోక్రసీ ఇండెక్స్‌లో 150వ స్థానంలో నిలవగా, ఉక్రెయిన్ 92వ స్థానంలో నిలిచింది. రష్యాను నియంతృత్వ దేశంగా పేర్కొనగా.. ఉక్రెయిన్‌ను హైబ్రిడ్ పాలన అమలవుతున్న దేశంగా ఈ నివేదిక వర్గీకరించింది. ఇరాక్ సహా అనేక అరబ్ దేశాలను నిరంకుశ పాలన అమలవుతున్న దేశాలుగా నివేదిక పేర్కొంది. ఈ దేశాల్లో 2012 నుంచి స్కోర్ తగ్గుతోందని.. ఆయా దేశాల్లో సంపూర్ణ రాచరికాలు, నిరంకుశ పాలనతో పాటు కొన్ని దేశాల్లో అంతర్గత ఘర్షణల కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా దేశాల్లో ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాతినిధ్యం అత్యంత అరుదు అని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇరాక్ 2018లో 4.1 స్కోరుతో ఉండగా.. అది 2024 నాటికి 2.8కు క్షీణించి 167 దేశాల్లో 126వ స్థానంలో నిలిచింది.

# గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

## గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ

గాంధీనగర్,మార్చి3(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔ:చిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం.ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

# ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీలుగా పింగళి శ్రీపాల్ రెడ్డి, మల్క కొమురయ్య విజయం



మొదటిపేజీ తరువాయి..

రెండో ప్రాధాన్యత ఓట్లతో సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిపై శ్రీపాల్ రెడ్డి గెలుపొందారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 24,139 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఇవాళ ఉదయం ఉదయం 8 గంటలకు మొదలైన కౌంటింగ్ ప్రక్రియ రాత్రి 9 గంటలకు ముగిసింది. మొత్తం 25 టేబుళ్లలో కౌంటింగ్ నిర్వహించారు. మరోవైపు కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా మల్లా కొమురయ్య విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో 2,50,106 మంది ఓటు వేయగా బీజేపీ మద్దతున్న కొమురయ్యకు 12,959 ఓట్లు వచ్చాయి. కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కౌంటింగ్ జరిగింది. ఈ విజయం ఉపాధ్యాయుల ఆత్మగౌరవమని శ్రీపాల్ రెడ్డి చెప్పారు. ఇది ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఇచ్చిన తీర్పు అని తెలిపారు. రాష్ట్రంలో పాఠశాల, ఉన్నతవిద్య కోసం కృషి చేస్తానని, ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలపై పోరాడతానని ఆయన ప్రకటించారు. విద్యారంగంలో తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా నిలుపేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మరోవైపు కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం కౌంటింగ్ కొనసాగుతోంది. రేపటి వరకు ఫలితం రావొచ్చని అధికారులు అంచనావేశారు.

# తెలంగాణలో సీఎం మార్పు తథ్యం

మొదటిపేజీ తరువాయి..

ఆశీర్వాదం ఉంటే ఇంకా పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే.. ఢిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం ఆయనకు ముఖ్యం. కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పింది. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది. ఒక్క మంత్రి కూడా సీఎంని ఖాతరు చేయడంలేదు' అని వ్యాఖ్యానించారు.



ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇన్‌చార్జీ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'మిషన్ సీఎం చేంజ్' టాస్క్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారని తెలిపారు. అయితే గతంలో తాను ఇదే విషయాన్ని స్పష్టం చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుంభకోణాలతోపాటు ఇతర ట్యాక్స్‌లపై కాంగ్రెస్ పార్టీలో కథలు, కథలుగా చెప్పుకొంటున్నారన్నారు. అయితే కేబినెట్‌లో కలహాలు నడుస్తున్నాయని తెలిపారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అంటే తెలంగాణ ఆడబిడ్డలు కాదని.. ఢిల్లీ ఆడబిడ్డ మీనాక్షి నటరాజన్ చేతిలో తన భవిష్యత్తు ఉందని రేవంత్ రెడ్డి చెప్పకనే చెప్పారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. సీఎం మార్పుపై గ్రౌండ్ ప్రిపేర్ చేయడానికి మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చి కేబినెట్‌లోని ఓ నేతలకు ఆ బాధ్యతను అప్పగిస్తారని వివరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి నరం లేని నాలుక ... ఎప్పుడు ఏమైనా మాట్లాడుతాడంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారుతో పాటు కేబినెట్‌సైతం గాడి తప్పిందని విమర్శించారు. మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారన్నారు. రాజు.. సామంత రాజు తరహాలో వ్యవహరిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఒక్క మంత్రి సైతం తనను లెక్క చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పుకున్నారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 17వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాడని... దాదాపు ఆరేడు నెలల తర్వాత పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని వివరించారు. ఆ తర్వాత బయటకు వచ్చి ఎవరో తన కుర్చీపై కన్నేశారని చెప్పడమంటే.. రాహుల్ గాంధీ ఎలాంటి ఇండికేషన్ ఇచ్చారో అర్థమవుతుందన్నారు. కొందరు మంత్రులు తన సీఎం కుర్చీపై కన్నేశారని.. కేబినెట్ మంత్రులు తన మాట వినడం లేదన్నారు. సీఎంను పని చేయనీయకుండా, ఆయన కుర్చీపై కన్నేసిందెవరని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు.. ఈ కుర్చీపై కన్నేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డికి వారు సహకరించడం లేదా? అని సందేహం వ్యక్తం చేశారు. వీరి మధ్య మూటల పంచాయితితోనేనా లేక మరేదైనా కారణముందా? అని ప్రశ్నించారు. ఆ క్రమంలోనే సీఎంను ఎస్ఎల్బీసీ వద్దకు రానీయ లేదన్నారు. తాము వెళ్లి స్టేట్‌మెంట్ ఇస్తే.. ఆ తర్వాత 8 రోజులకు దుర్ఘటన చోటు చేసుకున్న ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారన్నారు. సీఎంకు ఎక్కడికక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెక్ పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎప్పటి సమాచారాన్ని అప్పుడు ఢిల్లీకి చేరవేస్తున్నది ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారన్నారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీలో అపాయింట్‌మెంట్ దొరకకుండా చేస్తున్నది సైతం ఉత్తమ్ కుమార్ రెడ్డేనని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని గుర్తు చేశారు.తెలంగాణలో పార్టీ ఇన్‌ఛార్జీని మార్చడంలో ప్రధాన భూమిక, మాస్టర్ ప్లాన్ అంతా ఉత్తమ్ కుమార్ రెడ్డిదేనని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డితో గిఫ్ట్‌లు తీసుకొని సపోర్ట్ చేస్తుందని ఓ చర్చ సైతం పార్టీలో సాగుతోందన్నారు.

# మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలి

హైదరాబాద్,ఫిబ్రవరి3(సాక్ష్యం): మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు.జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు.

మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు.

వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్‌దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు.

# చెత్త నిర్ణయాలతో సంక్షోభంలోకి తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. కరోనా కన్నా డేంజరస్ వైరస్ కాంగ్రెస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ పనులకు రూ.3300 కోట్లు ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని




ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేదని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# హైదరాబాద్-శ్రీశైలం-నంద్యాల మధ్య ఎలివేటెడ్ కారిడార్

మొదటిపేజీ తరువాయి..

ఈ హైవే పైనే వెళ్తుంటారు. ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు డిసైడ్ అయ్యారు. 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి.. నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా వెళ్లనుంది.

ఇందులో 62 కిలోమీటర్ల దూరం రెండు లేన్ల ఘాట్లతో ఇరుకుగా ఉంది. దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవతున్నాయి. ఈ ప్రాంతంలో టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి. దానికి తోడు హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి దూరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టారు. ఈ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రోడ్డును విస్తరించాక ఎలివేటెడ్ కారిడార్ మీదుగా వాహనాలు 24 గంటలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఫ్లైఓవర్ మధ్యలో వాహనాలు



ఎక్కి, దిగేలా ర్యాంపులు నిర్మించొద్దని అటవీశాఖ సూచించింది. లైటింగ్ అధికంగా ఉంటే వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుందని ఎలివేటెడ్ కారిడార్‌పై రాత్రివేళ తక్కువ లైటింగ్ పెట్టాలని, నేషనల్ వైల్డ్‌లైఫ్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. మొత్తంగా హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లేవాళ్లతో పాటు, ఏపీకి వెళ్లేవాళ్లకు కూడా ఈ కారిడార్ వల్ల సమయం కలిసి వస్తుంది.

# రంగనాయక్‌సాగర్‌ను పరిశీలించిన అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి3(సాక్ష్యం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూచనతో అధికారులు కదిలారు. నిన్న సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్‌ను రంగనాయక సాగర్ నుంచి నీళ్లు ఇప్పించాలని తంగళ్లపల్లి మండలంలోని జిల్లెళ్ల, నేరెళ్ల, చిన్న లింగాపూర్, రామచంద్రపురం, దాచారం రైతులు కోరిన విషయం తెలిసిందే. స్పందించిన కేటీఆర్ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి నీళ్లు అందివ్వాలని సూచించారు. దీంతో సోమవారం జక్కాపూర్‌లోని రంగనాయక సాగర్ కాల్వను ఎస్ఈ రవీందర్, అధికారులు తంగళ్లపల్లి మండలంలో రైతులుతో కలిసి సందర్శించారు. కాలువను పరిశీలించి నీటి సరఫరా చేస్తామని, నీటి ఫ్లో కూడా పెంచుతామని పేర్కొన్నారు. రంగనాయక సాగర్ కాల్వ నుంచి జిల్లెళ్ల వరకు నీటి సరఫరా చేస్తామని, కాలువలో భూములు కోల్పోయిన రైతులకు, పెండింగ్‌లో ఉన్న భూ పరిహారం రూ.55 లక్షలు రైతులకు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రంగనాయక సార్ కాలువ ద్వారా అందరికీ సమానంగా నీటి సరఫరా చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు తంగళ్లపల్లి మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో మాజీ సర్పంచ్ మాట్ల మధు, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఏనుగు రాజేశ్వరరావు, రైతులు ఉన్నారు.

**బహిరంగ ప్రకటన**

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీమతి యడవలి శుభరాజిత, భర్త: శ్రీ.వై. సురేష్,** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, అల్వాల్ మండలం, యాప్రాల్ గ్రామములో గల, ప్లాట్ నెం.182, విస్తీర్ణం 170.0 చదరపు గజములు, సర్వే నెం. 247/అ (పాత నెం. 247), పై ఋణం పొందుటకు, సికింద్రాబాద్‌కి చెందిన ఫైలు నెంబర్ 70010 50004583 కలిగిన దానిని ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో లింక్ డాక్యుమెంట్ అనగా 1) 04.07.023 తేదీతో కలిగిన ఎజిపిఎ డాక్యుమెంట్ నెం. 4836/2023, రిజిస్టర్ కార్యాలయం మల్కాజగిరిలో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నది. విచారణలో ఒరిజినల్స్ కనిపించుట లేదని తెలియవచ్చినది. డాక్యుమెంట్‌ను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందు మూలముగా హెచ్చరించబడి యున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్‌తో ఏ విధమైన వ్యవహారము నిర్వహించినను వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.

సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహారెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
ఇంటి నం. 11-13-194/1/4,
ప్లాట్ నం. 5, రోడ్ నం. 3,
గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట,
రంగారెడ్డి జిల్లా - 500 035.
ఫోన్ నం. 63014 26732

## ప్రజా సమస్యలు పరిష్కరం కోసం అహర్నిశలు కృషి చేయాలి



ములుగు ప్రతినిధి మార్చి 03(సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని కొండాయి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారుగ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తామన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారించే దిశగా ప్రజల్లో ఉంటూ కార్యకర్తలు పార్టీ కోసం పని చెయ్యాలని అన్నారు.కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య తెలిపారు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ములుగు ప్రతినిధి మార్చి 03(సాక్ష్యం న్యూస్) మృతుడి కుటుంబాన్ని పరామర్శించి దిశకర్మకు బియ్యం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు అందించారు. సోమవారం మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా మండల ఇంచార్జి జాడి రాంబాబు ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలంలో భూపతిపూర్ గ్రామానికి చెందిన చాట్ల బాబు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి దిశాకర్మ కు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు హాజరై బాబు కుటుంబాన్ని పరామర్శించి బాబు సతీమణి స్వప్న కి దైర్యం చెప్పి ప్రభుత్వం నుండి వచ్చే అర్హులైన ప్రతి పథకం వారికి అందేలా చూస్తామని వారి కుటుంబానికి పూర్తి భరోసా ఇచ్చి బియ్యం, వంట సామాను, కూరగాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు చేర్ప పగిడయ్య, మండల నాయకులు చిదరీ సుమన్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మాదాసు రాజేందర్,మాజీ ఎంపీటీసీ మండలం నాయకులు తడకల మధుకర్,పూనెం బాబు, మాజీ ఉప సర్పంచ్ అలెం జంపయ్య,చేర్ప కుటుంబారావు,మండల యూత్ నాయకులు జాడి నరేష్,గణేష్, రమేష్, కిరణ్,సంతోష్, దివాకర్, తదితరులు పాల్గొన్నారు

## మహిళా ఉద్యోగులకు క్రీడలలో పాల్గొనాలి

* జిల్లా సంక్షేమాధికారి కె. శిరీష.



ములుగు ప్రతినిధి మార్చి 03 (సాక్ష్యం న్యూస్) మార్చి 8 వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర ఐఏఎస్ ప్రత్యేక అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో మన జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5 & 6 వ తేదీల్లో ఉదయం 10:00 గం. ల నుండి సాయంత్రం 05.00 గం. ల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి . శిరీష తెలిపారు.జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్ ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కావున ములుగు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఇట్టి క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.


## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్

ములుగు ప్రతినిధి మార్చి 03(సాక్ష్యం న్యూస్) రాజీమార్గమే రాజమార్గం అనే సూత్రాన్ని అనుసరించి, వివాదాలను చక్కదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశం అని కక్షి దారులు స్వద్వినియోగం చేసుకోవాలినీ. ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.వివాదాలు ఒకసారి ప్రారంభమైతే, జీవితాంతం కొనసాగుతూనే ఉంటాయి. కానీ, వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, శాంతి సాధ్యమవుతుంది. అన్నారు. వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ, ఏటూరు నాగారం ఎస్ఐ తెలిపారు.ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీ వరకు ములుగు కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.ఎ లాంటి కేసులు రాజీ పడవచ్చు?జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని ఎస్ఐ తాజుద్దీన్ పేర్కొన్నారు.కేసులు యాక్సిడెంట్ కేసులుచీటింగ్ (మోసం) కేసులు కొట్టుకున్న కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులుచిన్న చిన్న దొంగతనం కేసులు కరోనా సమయంలో నమోదైన కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు) ఇతర రాజీపడదగిన కేసులు

**కోర్టుకు ఎలా హాజరు కావాలి?**

మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే, వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు . నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలి.తమ ఆధార్ కార్డు తీసుకుని, సంబంధిత కోర్ట్ లేదా నిర్ణీత ప్రదేశంలో హాజరు కావాలి.కోర్టులో హాజరైన వెంటనే, రాజీ ప్రక్రియను పూర్తి చేసి, కేసును పూర్తిగా ముగించుకునే అవకాశం ఉంటుంది.జాతీయ లోక్ అదాలత్ ద్వారా లాభాలు కేసుల తక్షణ పరిష్కారం సంవత్సరాల తరబడి సాగే న్యాయపరమైన చికాకుల నుంచి విముక్తి సంఖ్యాబద్ధ (ఫార్మల్) కోర్టు ప్రక్రియ అవసరం లేదులీగల్ ఫీజు, కోర్టు ఖర్చుల తగ్గింపు సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన శాంతి సాధన మార్గం ప్రతిరోజూ కోర్టుకు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యను ఒకే రోజు పరిష్కరించుకునే అవకాశంజాతీయ లోక్ అదాలత్ బాధితులకు మంచి అవకాశం అని ఎస్ఐ తాజుద్దీన్ తెలియజేసారు. కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి, న్యాయం పొందాలని సూచించారు.




# యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి

* జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
* రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి.
* వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు.




ములుగు ప్రతినిధి మార్చి 03(సాక్ష్యం న్యూస్)రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి.యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా లర్స్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు






మెదక్ జిల్లా ప్రతినిధి 3 మార్చ్ సాక్ష్యం: సోమవారం అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో లర్స్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీ ప్రాంతాలలో దరఖాస్తు చేసుకున్న లర్స్ లను క్షేత్ర స్థాయిలో ప్రత్యేక బృందాలు పరిశీలించి, ఎటువంటి సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. నీటిపారుదల శాఖ ఫ్టల్ , రెవెన్యూ ప్రభుత్వ భూమి చెరువు శికం, దేవాదాయ నాల మొదలైన వాటిని తనిఖీ చేయాలి, డాక్యుమెంటేషన్ తయారీ పరంగా మున్సిపల్ పంచాయతీ సిబ్బంది తనిఖీ చేయాలి. ఉమ్మడి సర్వే బృందం దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారం ఇచ్చి, వివరాలు మరియు వాస్తవాలను తెలుసుకోవడానికి మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా లర్స్ దరఖాస్తులను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.డిఆర్ఓ భుజంగరావు,మెదక్ రాడిఓ రమాదేవి, డిపో యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, అధికారులు ఎంపీ మరియు సంబంధిత సిబ్బంది ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం

* జిల్లాలో పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.



మెదక్ జిల్లా ప్రతినిధి 3 మార్చి సాక్ష్యం : సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బెంగళూరు బృందంతో కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో బెంగళూరు బృందం పర్యటించి ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ లో సమస్యలను నివృత్తికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంగ్లీష్ ,తెలుగు సబ్జెక్టులలో నెలకొన్న సమస్యల గురించి కలెక్టర్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందానికి వివరించగా సమస్యలను నివృత్తి చేసి చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందం సభ్యులు అనంతి ఆకాష్, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇండ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేయాలి



సిపిఎం నాయకులు

చిట్యాల మార్చ్ 3(సాక్ష్యం); ఉరుమడ్ల లో పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఇండ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో సోమవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఇళ్ళ స్థలాల కోసం 47 వ సర్వే నెంబర్ లో ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి ఏండ్లు గడుస్తున్నా, పేదలను గుర్తించి ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ఇట్టి ఇండ్ల స్థలాల భూమి లో కొంత బాగం పల్లె పకృతి వనం కింద చెట్లు నాటగా, మిగతా భూమిలో పద్నాలుగు మంది కి గత ప్రభుత్వం పట్టాలు ఇచ్చినా, స్థలాలు చూపెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పేదలను గుర్తించి ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు ఐతరాజు నర్సింహ్,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు కురుపటి లింగయ్య,జనపాల శ్రీను,కొరబోయిన వెంకటేష్,జనపాల నర్సమ్మ, మారమ్మ, జనపాల సునీత,ఆవుల రేణుక, మమత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్స్ ప్రదర్శనలో చిట్యాల విద్యార్థుల ప్రతిభ



చిట్యాల మార్చ్ 03(సాక్ష్యం); ఉప్పల్ మిని శిల్పారామంలో సోహన్ అకాడమీ నిర్వహించిన రోబోటిక్స్ ప్రదర్శనలో చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కే అశ్విత,ఎం సంకీర్తన పాల్గొని స్మార్ట్ సిటీ మోడల్ ను తయారు చేసి ప్రదర్శించడంతో సందర్శకులు నుంచి ప్రశంసలు అందుకున్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కోణం శ్రీనివాస్ మార్గదర్శకంలో అకాడమీ శిక్షకుడు అజయ్ సహకారంతో విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ ఛాలెంజ్ ను పూర్తిచేసి విజేతలుగా నిలిచారు.శనివారం నాడు సోహన్ అకాడమీ వ్యవస్థాపకుడు కొమరగిరి సహదేవ్ విజేతలకు బహుమతి అందజేశారు. సోమవారం నాడు చిట్యాల జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి మాధవి,ఉపాధ్యాయులు చిలక రాజు శ్రీనివాస్ ,ఏ పద్మజ,జి ఇందిరా,ఏ కవిత,ఎన్ సైదులు,సిహెచ్ ప్రసన్న, సిహెచ్ శంకర్,ఎండి సాదిక్,ఎం జానకి,ఎం సౌమ్య,తిరుమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం



చిట్యాల మార్చ్ 03(సాక్ష్యం); చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అంగన్వాడి2,5కేంద్రాలలో పోషణ మాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు అండాలు,ధనలక్ష్మి స్త్రీలకు పాలు పండ్లు అందజేసి శ్రీమంతం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారాన్ని తీసుకోవాలని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు వ్యాధుల బారిన పడకుండా రోగ నిరోధక శక్తి కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తల్లులు చిన్నారులు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారీజాత,ఆయాలు జి లక్ష్మమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అవగాహన సదస్సు



భద్రాద్రి కొత్తగూడెంప్రతినిధి, మార్చి 03, సాక్ష్యం న్యూస్), డి ఆర్ డి ఓ ఆధ్వర్యం లో విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టుటకు గాను కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కు రెండు రోజుల జిల్లా స్థాయి అవగాహనా సదస్సు నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సదస్సు లో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కు బల్క్ కటింగ్, స్టిచింగ్, క్లోత్ లో రకములు, క్లోత్ పన్నాలు, కొలతలు తీసుకునే విధానం, కాజా , గుండీ లు కుట్టే మెషిన్స్ పై శిక్షణ ఇచ్చారు.జిల్లా రిసోర్స్ టీం అరుగురు , టి ఓ టీ సభ్యులు,హబ్ మోడల్ మండల స్థాయి రిసోర్స్ పర్సన్స్ 132, స్పోక్ మోడల్ గ్రామ స్థాయి రిసోర్స్ టీం ప్రతీ గ్రామం నుండి పది మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పిడి అర్బన్, జిల్లా సమైక్య ప్రెసిడెంట్ , తదితరులు ,పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు స్వీకరించిన అజంతా



భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 03,(సాక్ష్యం న్యూస్), మ ణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ డాక్టర్ గా అజంతా పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 03,(సాక్ష్యం న్యూస్ ), ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, తహసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ , సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



సాక్ష్యం (పాపన్నపేట మార్చి 3) మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ గా ఆయేషా, అడిషనల్ కలెక్టర్ చరణ్ , డీఈవో గా కిరణ్ , ఎంఈఓ గా సభా, హెచ్ఎం గా సంతోష్, ఉపాధ్యాయులుగా ప్రవీణ్, కీర్తన, కావేరి ,చామంతి,శృతి అశ్విని, రాకేష్, ఫైజాన్, సోను, తదితరులు వ్యవహరించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాహేశ్వర్, వెంకటేశం, అంజా గౌడ్, ప్రవీణ్, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణకాంత్, మోహన్ రావు ,యాదయ్య, మంగ నర్సింలు, శ్రీహరి,రియాజ్,భట్టు నాగరాజు, రజిత, కవిత, ఇందిరా, పద్మ తదితరులు వారి. పనితీరును పర్యవేక్షించారు ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ని పరామర్శించిన నీలం మధు ముదిరాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి 3 మార్చ్ సాక్ష్యం :** గుండెకు సంబంధించిన సమస్యతో శస్త్ర చికిత్స చేసుకున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారిని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పరామర్శించారు.సోమవారం ఉదయం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో మదన్ రెడ్డి ని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన మదన్ రెడ్డి ఆ ప్రజల ఆశీస్సులతో పాటు ఆ భగవంతుడి కృపా కటాక్షాలతో తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య...



**సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 3)** ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన గంగన్నోల్ల రత్నయ్య (55) కూలీ పనులు చేసుకుంటు న్నాడు.ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసి అదే గ్రామంలో తన కూతురి ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో కూతురు ఇంట్లో నిద్రించేందుకు వెళ్లాడు.సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో స్థానికులు చూడగా రత్నయ్య ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.తన తండ్రి మృతిపై అనుమానం ఉందని కూతురు ఉషాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీ బీరప్ప జాతర ఉత్సవాల్లో పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



**మెదక్ జిల్లా 3 మార్చ్ సాక్ష్యం:** నర్సాపూర్ నియోజకవర్గం, చిలీప్ చెడ్ మండలం, అజ్జమర్రి గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ బీరప్ప జాతర ఉత్సవాల్లో పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన శ్రీ బీరప్ప స్వామి దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో ముచ్చటించారు.ఆయన మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అంటూ పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## యాద్గార్పల్లి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..!!



*** పాతిక సంవత్సరాల తర్వాత కలుసుకున్న పాత మిత్రులు**

**మిర్యాలగూడ, డివిజన్ మార్చి 03(సాక్ష్యం న్యూస్)** ఓనమాలు నేర్చుకున్న దగ్గర నుండి పదవ తరగతి వరకు వారంతా కలిసి చదువుకున్న మిత్రులు పై చదువులు జీవన ఉపాధి అంటూ ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. తమ అనుబంధాన్ని గుర్తు చేసుకునేందుకు తిరిగి పాతిక సంవత్సరాలు తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు.ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు.తమకు విద్య బోధన చేసిన గురువుల ను ఘనంగా సన్మానించారు.ఆనందోత్సవాల మధ్య పాతికేళ్ళు వెనక్కి వెళ్లి ఆనాటి రోజులను గుర్తు చేసుకుని ఆనందపారవశ్యంలో మునిగితేలా రు.ఈ అహ్లాదకర సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్పల్లి హైస్కూల్లో కనిపించి, కనువిందు చేసింది. 1999 -2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. దురదూర ప్రాంతాలలో స్థిరపడిన వారంతా ఒకే చోట ఏకమై తమ పాత జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు.

తమ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బిక్షపతి, నాగార్జున రెడ్డి, కవితసుహాసిని లను ఘనంగా సన్మానించారు. ఆటపాట లతో విందు భోజనాలతో ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈకార్యక్రంలో విద్యార్థిని విద్యార్థులు పిచ్చ మ్మ,పద్మ, వాని, సంధ్య,ప్రణీత,సోములమ్మ,శ్రీదేవి, మటయ్య,టీ సైదు లు, ఎం సైదులు,నక్క ప్రసాద్,రవి,నాగేందర్,ప్రభాకర్, నాగయ్య, మహేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





**సాక్ష్యం (పాపన్నపేటమార్చ్ 3):** మండలం పరిధి లోని చిత్రియాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.గంగమ్మ దేవాలయం ప్రాంగణంలో బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధిశెట్టి శ్రీకాంత్,గోవింద్ నాయక్,ప్రశాంత్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆకుల శ్రీనివాస్ ,కుమ్మరి విట్టల్,ఆకుల శ్రీనివాస్,గౌస్,రఘు,కైరొద్దీన్,భుపాల్,లక్ష్మీనారాయణ,నర్సింలు,శేఖయ్య, ఎండి సలావుద్దీన్ తదితరులు ఉన్నారు.

## డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నర్సంపేట (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2006 - 2009 సంవత్సరంలో బి.ఏ చదువుకున్న పూర్వ విద్యార్థులు 16 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు..

తమ డిగ్రీ కాలేజీలో చదువుకున్న తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని స్నేహితులం దరూ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల ఓంకారేశ్వరి జ్యో తి రమ్య రహమతా శ్వేత సాంబలక్ష్మి నాగరాణి రమాదేవి కోమలత కవిత మాధవి రజిత యాకలక్ష్మి అరుణ సతీష్ రాము కిట్టు రవి నాగరాజు స్వీమ్మర్ రాజు రామకృష్ణ అనిల్, రాజేష్అ నాగేశ్వర్ బాలాజీ, కుమార్ సోము పూర్ణచందర్ నరేష్ స్వామి ప్రశాంత్ మొయినుద్దీన్ ఐలయ్య కర్ణాకర్ రమేష్ సురేందర్, రాజు సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయహుండీలలో నగదు సైతం మాయం



**సాక్ష్యం న్యూస్ మార్చి03 దంతాలపల్లి ప్రతినిధి:** దంతాలపల్లి మండలం దాట్ల గ్రామములో అమ్మవారి ఆలయాల్లో దొంగతనాలు జరిగినట్లు స్థానిక ఎస్ఐ పి.రాజు తెలియజేశారు. ఎస్ఐ పి.రాజు తెలిపిన వివరాల ప్రకారం దాట్ల గ్రామంలోని పెద్దమ్మ తల్లి, గంగాదేవి తల్లి ఆలయాల్లో రెండు చోట్ల హుండీలలో నగదు సుమారు 20వేల రూపాయలు దొంగిలించినట్లు అదే గ్రామానికి చెందిన పంజా బిక్షం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని అన్నారు. పూర్తి వివరాలతో చేస్తామని ఎస్సై పి రాజు తెలియజేశారు.

## వివాదానికి నిలయంగా బోరబండ పీఎస్..

**రెండేళ్లలో మారిన ఐదుగురు ఇన్స్పెక్టర్లు**

**ఎర్రగడ్డ, మార్చి 3 :** బోరబండ పోలీస్ స్టేషన్.. పశ్చిమ మండలం, ఎస్ఆర్ నగర్ డివిజన్లో 2023 జూన్ 2వ తేదీన ప్రారంభమైంది. అంటే ఈ పోలీస్ స్టేషన్ ఏర్పడి రెండేళ్లు కూడా పూర్తి కాలేదు. కానీ ఇప్పటివరకు ఐదుగురు ఇన్స్పెక్టర్లు మారారు.ఈ పోలీస్ స్టేషన్లో తొలి ఇన్స్పెక్టర్గా కామల్ల రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. నాలుగున్నర నెలలకు ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. రవికుమార్ స్థానంలో వచ్చిన సుంకర విజయ్ కేవలం మూడు నెలలు మాత్రమే విధులు నిర్వహించారు. ఆ వెంటనే బదిలీ చేశారు. ఆయన స్థానంలో వచ్చిన కె.ఆదిరెడ్డి కూడా ఒక నెల రోజులు మాత్రమే బోరబండ ఇన్స్పెక్టర్గా పనిచేశారు. బదిలీ వేటు పడటంతో వెళ్లిపోయారు. గతేడాది మార్చి నెలలో ఈ పోలీస్ స్టేషన్కు నాలుగో ఇన్స్పెక్టర్గా సుంకరి వీరశేఖర్ బాధ్యతలు తీసుకున్నారు. తాజాగా వీరశేఖర్ను బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. వీరశేఖర్ స్థానంలో మల్కాపురం సురేందర్ బోరబండ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన బదిలీల వెనుక వివాదాస్పద అంశాలు ప్రధాన కారణమని సమాచారం.




నర్సాపూర్ మండలం సీతారాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వడ్డేపల్లి విష్ణు వర్ధన్ గారి మాతృమూర్తి వడ్డేపల్లి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా ప్రతినిధి 3 మార్చ్ సాక్ష్యం



## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాములు అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే!!





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పిలుట్ల గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయం స్థానికులు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి తెలియజేశారు. తక్షణమే పిలుట్ల గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు చింత స్వామి, నాయిని దామోదర్ రెడ్డి, వార్డెన్ నరసింహారెడ్డి, బుర్ర పోచ గౌడ్, కమ్మరి సురేష్, సంద్రు సుదర్శన్, మరియు ఏపీవోఅనిల్ కుమార్, ఈసీ సురేందర్, టీఏ శ్రీనివాస్, యాదయ్య, రాజేష్, దన్ సింగ్, మన్సూర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు దామోదర్, మరియు మండలంలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు అంతక్రియలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి దొంతి అవియుక్త్ రెడ్డి ఆర్థిక సహాయం



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** బాధిత మృతుడి కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మాట్ల స్వామి మృతి చెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు యువ నేత దొంతి అవియుక్త్ రెడ్డి రూ10 వేల రూపాయల ఆర్థిక సహాయం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ మాలోత్ మోహన్ బత్తిలి మహేష్ బేతి భరత్ స్వామి రవి దీక్షపతి కళ్ళపెల్లి రాజేష్ అరుణ్ అరవిందు రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు పాటల నిరాజనంలో కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్!!



**సాక్ష్యంన్యూస్, శివంపేట.**శివంపేట మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ రవీంద్ర భారతి స్టేడియంలో జరిగిన ప్రజా పాలనకు పాటల నిరాజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, బిసి కులగణన చేసినందుకు ఏపూరి సోమన్న కళాబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనకు పాటల నిరాజనం కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన, భాగస్వాములు అయిన వారు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చాకలి ఎల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన పిఏసిఎస్ ఛైర్మన్

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేటమండల కేంద్రంలోని పోతులబొగుడ గ్రామానికి చెందిన చాకలి ఎల్లమ్మ అకస్మాత్తుగా ఈరోజు ఉదయం మరణించడం జరిగింది ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్భాంధవుడు శివంపేట్ మండల్ పిఏసిఎస్ ఛైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి వారి కుటుంబానికి తన సొంత నిధులతో 5000 రూపాలు ఆర్థిక సహాయం తన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, డప్పు నర్సింలు, చాపల బిక్షపతి, కుమ్మరి నర్సింలు, పత్రాల స్వామి గౌడ్, గద్దె గణేష్, కొలిచెల్మే వెంకటేష్, గ్రామ ప్రజలు గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.




## అభిరుచులు కలవకపోయినా.. అన్యోన్యంగా ఉండచ్చట

ప్రేమైనా, పెళ్లైనా.. ఇద్దరి ఆలోచనలు, అభిరుచులు కలిస్తేనే ఆ బంధం శాశ్వతమవుతుందంటారు చాలామంది. కానీ అలా ఏరి కోరి ఎంచుకున్న బంధాలే ఈ రోజుల్లో మూణ్నాళ్ల ముచ్చటగా మారడం చూస్తున్నాం. మనస్తత్వం నచ్చట్లేదనో, ఆలోచనలకు తగినట్లుగా నడచుకోవట్లేదనో.. నూరేళ్ల బంధాన్ని మధ్యలోనే తెంచుకుంటున్నాయి చాలా జంటలు. ఈ సమస్యంతా ఎందుకనుకున్నాయో, ఏమో.. ఈ కాలంలో కొన్ని జంటలు ఇందుకు పూర్తి భిన్నమైన డేటింగ్ రూల్స్ పాటించేస్తున్నాయి. ఈ క్రమంలోనే అభిరుచులు, ఆలోచనలు ఒకేలా కాకుండా.. పూర్తి భిన్నంగా ఉన్న వారినే తమ భాగస్వామిగా ఎంచుకుంటున్నారట! ఒక్కమాటలో చెప్పాలంటే.. తమకు నచ్చినట్లుగా ఉంటూనే.. ఎదుటివారి ఇష్టాయిష్టాలకు గౌరవమివ్వడమన్నమాట! 'కాంట్రా డేటింగ్'గా పిలిచే ఈ రిలేషన్‌షిప్ ట్రెండ్ జంటల అనుబంధాన్ని శాశ్వతం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి, అభిరుచులు కలవకపోయినా అన్యోన్యంగా ఉండడం ఎలా సాధ్యమో తెలుసుకుందాం రండి. భర్తకు నచ్చేలా భార్య, భార్యకు నచ్చేలా భర్త నడుచుకోవడం పాత పద్ధతి. ఎవరికి నచ్చేలా వాళ్లు ఉండడం కొత్త ట్రెండ్. ఇక ఆలోచనలు, అభిరుచులు, కెరీర్, జీవనశైలి ఎంపికలు.. ఇలా ప్రతి విషయంలోనూ తమకు భిన్నమైన మనస్తత్వం ఉన్న వ్యక్తిని జీవిత భాగస్వామిగా ఎంచుకోవడమే 'కాంట్రా డేటింగ్'. ఇలాంటి జంటల రూటే సెపరేటు అంటున్నారు నిపుణులు. ప్రేమించడానికైనా, పెళ్లి చేసుకోవడానికైనా ఇలాంటి వ్యక్తుల్ని ఎంచుకోవడమంటే ఒక రకంగా కంఫర్ట్ జోన్ నుంచి బయటపడడమే అని చెబుతున్నారు.

**మీలా ఉండకూడదట!**

భాగస్వామి తమకు నచ్చినట్లు ఉండాలనుకోవడం తప్పు కాదు.. అయితే ఈ భావనే కొన్నాళ్లకు భాగస్వామిపై ఆధిపత్య ధోరణికి కారణమవ్వచ్చంటున్నారు నిపుణులు. తద్వారా ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు, పొరపచ్చాలు వచ్చే ఆస్కారం ఎక్కువంటున్నారు. అయితే కాంట్రా డేటింగ్‌లో ఇవేవీ ఉండవట! తమకు పూర్తి భిన్నమైన వ్యక్తిని ఎంచుకోవడం వల్ల ఎవరి పరిధుల్లో వారికి పూర్తి స్వేచ్ఛ లభిస్తుందని, ఇది క్రమంగా ఇద్దరి మధ్య ప్రేమను, అన్యోన్యతను పెంచుతుందని చెబుతున్నారు. అయితే ఇది విజయవంతం కావాలంటే.. భాగస్వామిని ఎంచుకునే విషయంలో కొన్ని అంశాలు కీలకమంటున్నారు. ఎంతసేపూ అలవాటైన కంఫర్ట్ జోన్‌లోనే కూర్చోకుండా.. సాహసాలు చేసే వాళ్లు, ఇలాంటి రంగాల్లో కొనసాగే వారితో అనుబంధం ఏర్పరచుకోవాలంటున్నారు నిపుణులు. ఫలితంగా మనమూ ధైర్యవంతులం కావచ్చు.. అలాగే వారి నుంచి బోలెడన్ని విషయాలూ నేర్చుకోవచ్చు.భిన్న మనస్తత్వం ఉన్న వ్యక్తిని ఎంచుకున్నా.. మన ఎంపిక సరైనదిగా ఉండాలట! అంటే.. మనం ఎలాగైతే వాళ్ల అభిరుచులు, అభిప్రాయాలకు విలువిస్తున్నామో.. వాళ్లూ అలాగే మన ఇష్టాయిష్టాలకు విలువిచ్చే వారై ఉండాలంటున్నారు నిపుణులు. అలాంటి వాళ్లను జీవితంలోకి ఆహ్వానించినప్పుడే ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు రావంటున్నారు. ఈ రోజుల్లో చాలామంది తమ మనసుకు నచ్చితే చాలు.. భాగస్వామి వయసుతో పని లేదనుకుంటున్నారు. అలా వయోభేదం ఎక్కువగా ఉన్న జంటలు ఈ కాలంలో కామనైపోయాయి. ఇదీ కాంట్రా డేటింగ్ సంస్కృతిలో ఓ భాగమే అంటున్నారు నిపుణులు. అయితే ఈ క్రమంలోనూ ఒకరి అభిరుచుల్ని మరొకరు గౌరవించుకోవడం తప్పనిసరి! కాంట్రా డేటింగ్‌ని ఎంచుకునే వారు.. ఎదుటి వ్యక్తి బాహ్య సౌందర్యం కంటే వాళ్ల మనసునే ఇష్టపడడం కనిపిస్తుందంటున్నారు నిపుణులు. అలాంటప్పుడే తగిన భాగస్వామి దొరికే అవకాశాలు ఎక్కువంటున్నారు.



## ఆస్కార్ వేదికపై మోడ్రన్ 'చీరకట్టు'తో!



ఆస్కార్.. సినీ అవార్డుల వేడుకే అయినా ఫ్యాషన్ పరేడ్‌ను తలపిస్తుందీ ఉత్సవం. ప్రపంచ వ్యాప్తంగా సినీ రంగానికి చెందిన మహామహులు ఈ వేడుకలో పాల్గొనడం చూస్తుంటాం. ఇక నటీమణులు, ఇతర మహిళా సెలబ్రిటీలు ఒకరితో ఒకరు పోటీపడుతూ మరీ తమ ఫ్యాషన్లతో మాయ చేస్తుంటారు.ఆస్కార్.. సినీ అవార్డుల వేడుకే అయినా ఫ్యాషన్ పరేడ్‌ను తలపిస్తుందీ ఉత్సవం. ప్రపంచ వ్యాప్తంగా సినీ రంగానికి చెందిన మహామహులు ఈ వేడుకలో పాల్గొనడం చూస్తుంటాం. ఇక నటీమణులు, ఇతర మహిళా సెలబ్రిటీలు ఒకరితో ఒకరు పోటీపడుతూ మరీ తమ ఫ్యాషన్లతో మాయ చేస్తుంటారు. ఇలాంటి వేదికపై ఎవరైనా మోడ్రన్ దుస్తులు ధరించడానికే ఇష్టపడుతుంటారు. కానీ మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా మోడ్రన్ చీరకట్టును ఎంచుకున్నారు ప్రముఖ భారతీయ సినీ నిర్మాత గునీత్ మోంగా. రెండేళ్ల క్రితం 'ఆస్కార్' అవార్డు గెలుచుకున్న ఆమె.. ఈ ఏడాది అవార్డు రేసులో నిలిచి పురస్కారం దక్కించుకోకపోయినా.. తన ట్రెండీ చీరకట్టుతో ఈ అవార్డుల ప్రదానోత్సవంలో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

గునీత్ మోంగా.. భారతీయ చిత్ర నిర్మాతగా ఆమె మనందరికీ సుపరిచితమే! 'సఖియా ఎంటర్‌టైన్‌మెంట్' అనే నిర్మాణ సంస్థను స్థాపించి.. ఈ వేదికగా పలు సినిమాలు, లఘుచిత్రాలు, డాక్యుమెంటరీల్ని తెరకెక్కిస్తున్నారామె. తదితర చిత్రాల్ని నిర్మించిన ఆమె.. లఘుచిత్రాన్నీ తెరకెక్కించారు. 2023లో ఆస్కార్ బరిలో నిలిచిన ఈ షార్ట్ ఫిల్మ్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్నీ చేజిక్కించుకుంది. అయితే ఈ ఏడాది ఆస్కార్‌లో పోటీపడిన 'అనుజా' లఘుచిత్ర నిర్మాతల్లో గునీత్ కూడా ఒకరు. 'ఉత్తమ లఘుచిత్రం (లైవ్ యాక్షన్)' కేటగిరీలో నామినేట్ అయిన ఈ సినిమా అవార్డు గెలుచుకోలేకపోయింది. అయినా ఈ వేడుకలో పాల్గొన్న గునీత్.. రెడ్ కార్పెట్‌పై తన డ్రస్సింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నారు.

**ప్రి-స్టిచ్‌డ్ శారీ స్కర్ట్‌లో..!**

విభిన్న ఫ్యాషన్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ఆస్కార్ వేడుకల్లో మోడ్రన్ చీరకట్టుతో మెరిసిపోయారు గునీత్. సంప్రదాయ చీరకట్టుకు మోడ్రన్ హంగులు జోడిస్తూ డిజైన్ చేసిన బ్రౌన్ కలర్ ప్రి-స్టిచ్‌డ్ శారీ స్కర్ట్‌తో మెరుపులు మెరిపించారామె. దానిపై మ్యాచింగ్ కలర్ ట్రెంచ్ కోట్‌తో వన్నెలద్దారు. ఇక ఈ చీరను కళాకారులు చేత్తో రూపొందించగా.. కోట్‌పై వజ్రాలు పొదిగిన బటన్స్ అందరి దృష్టినీ ఆకర్షించాయి. ఇలా తన డ్రస్సింగ్‌కు జతగా ఇయర్ స్టడ్స్, గోల్డెన్ బ్రేస్‌లెట్ ధరించి హొయలుపోయిన ఈ చక్కనమ్మ.. మన దేశ సంస్కృతీ సంప్రదాయాలు, ఆహార్యాన్ని మరోసారి అంతర్జాతీయ వేదికపై చాటారు. ఈ శారీ స్కర్ట్, నగల్ని బాలీవుడ్ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా డిజైన్ చేశారు. ప్రస్తుతం గునీత్ శారీ స్కర్ట్.. అంతర్జాతీయ ఫ్యాషన్ ప్రియుల్ని ఆకట్టుకుంటోంది. అలాగే ఆమె శారీ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

**మెథడ్ డ్రస్సింగ్‌తో మాయ!**

ఇప్పుడే కాదు.. 2023లో ఆస్కార్ వేడుకల్లో పాల్గొన్న గునీత్.. అప్పుడూ చీరకట్టులోనే సందడి చేశారు. ఈ క్రమంలో పింక్ కలర్ బనారసీ శారీని ఎంచుకున్న ఆమె.. దానిపై తన షార్ట్ ఫిల్మ్ థీమ్‌ను ప్రతిబింబించేలా సిల్వర్ జరీతో ఏనుగు బొమ్మల మోటిఫ్స్‌తో కస్టమైజ్ చేయించుకున్నారు. తన చీరకట్టుకు పింక్ కలర్ ఫుల్ స్లీవ్స్ బ్లౌజ్‌తో మ్యాచ్ చేసిన ఈ లేడీ ప్రొడ్యూసర్.. సిల్వర్ జ్యుయలరీ, మ్యాచింగ్ క్లచ్‌తో తన లుక్‌ని పూర్తిచేశారు. ఇక ఆమె తన శారీపై ధరించిన.. ఎలిఫెంట్ బ్రూచ్ ఆకట్టుకుంది. ఇలా మెథడ్ డ్రస్సింగ్‌తో అప్పుడూ తన లుక్‌తో మాయ చేసిన గునీత్.. చీరకట్టుతోనే ఆస్కార్ అందుకొని మన దేశ సంస్కృతీ సంప్రదాయాలు, సినీ ప్రతిభను ప్రపంచానికి చాటారు. ఇక దేశవిదేశాల్లో జరిగే పలు కార్యక్రమాలు, అవార్డుల వేడుకల్లోనూ ఎక్కువగా చీరకట్టుతోనే దర్శనమిస్తుంటారీ సినీ నిర్మాత. తద్వారా తాను 'శారీ లవర్'ని అని చెప్పకనే చెబుతుంటారామె.

## వ్యాయామం తర్వాత రిలాక్సవడానికి..!



వ్యాయామానికి ముందు వార్మప్ చేయడం మనకు తెలిసిందే! అంటే.. దీంతో శరీరాన్ని వర్కవుట్‌కు సిద్ధం చేయడమన్నమాట! ఇదే విధంగా వ్యాయామం తర్వాత కూడా వార్మప్ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. దీనివల్ల ఆయా వ్యాయామాల వల్ల పట్టేసిన కండరాలు రిలాక్సవడంతో పాటు.. అలసటను దూరం చేసుకోవడానికి, గాయాలు కాకుండా జాగ్రత్త పడడానికి ఇది దోహదం చేస్తుంది.వ్యాయామానికి ముందు వార్మప్ చేయ డం మనకు తెలిసిందే! అంటే.. దీంతో శరీరాన్ని వర్కవుట్‌కు సిద్ధం చేయడమన్నమాట! ఇదే విధంగా వ్యాయామం తర్వాత కూడా వార్మప్ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. దీనివల్ల ఆయా వ్యాయామాల వల్ల పట్టేసిన కండరాలు రిలాక్సవడంతో పాటు.. అలసటను దూరం చేసుకో వడానికి, గాయాలు కాకుండా జాగ్రత్తపడడానికి ఇది దోహదం చేస్తుంది. అయితే ఇందుకోసం మార్కెట్లో కొన్ని ప్రత్యేకమైన టూల్స్/గ్యాడ్జెట్స్ అం దుబాటులో ఉన్నాయి. అవేంటో? వాటిని ఎలా వాడాలో తెలుసుకుందాం రండి..వ్యాయామం తర్వాత మహిళల్లో సాధారణంగా చీలమండలు, భుజాలు, కీళ్లలో నొప్పులు వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. ఆయా వర్కవుట్ల వల్ల పురుషులతో పోల్చితే మహిళల్లో మోకాళ్లలో ఉండే లిగమెంట్ గాయాలయ్యే అవకాశాలు 2-8 శాతం అధికమని ఓ అధ్యయనం చెబుతోంది. అయితే ఇలా జరగకుండా ఉండాలన్నా, వ్యాయామం తర్వాత తిరిగి కోలుకోవాలన్నా.. కొన్ని స్ట్రెచింగ్ టూల్స్‌తో వార్మప్ చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు.

### ఫోమ్ రోలర్స్

వ్యాయామం వల్ల కొన్ని శరీర భాగాల్లోని కండరాలు బిగుసుకుపోవచ్చు. తిరిగి వాటిని యథాస్థితికి తీసుకురావడానికి 'ఫోమ్ రోలర్స్' ఉపయోగపడతాయి. పొడుగ్గా, మందంగా ఉండే ట్యూబ్ ఆకృతిలో ఉండే వీటి ఉపరితలం ప్లెయిన్‌గా లేదంటే బొడిపెల్లా ఉంటుంది. వీటిని మెడ, భుజాలు, వీపు, కాళ్లు.. ఇలా కండరాలు బిగుసుకుపోయి నట్లనిపించిన చోట ఉంచి.. ముందుకు, వెనక్కి అంటూ రోల్ చేయాలి. దీనివల్ల ఆయా భాగాల్లో రక్తప్రసరణ మెరుగవుతుంది. తద్వారా కండరాలూ రిలాక్సై.. తదనంతర గాయాలు కాకుండా జాగ్రత్తపడచ్చు.

### పింకీ బాల్

ఒత్తిడిని దూరం చేసే స్ట్రెస్ బాల్ గురించి మనకు తెలిసిందే! మరి, ఈ 'పింకీ బాల్' ఏంటని అనుకుంటున్నారా? ఇదీ ఆ తరహా బాలే. లేటెక్స్ మెటీరియల్‌తో చేసిన రబ్బర్ బాల్ ఇది. వ్యాయామం కారణంగా అలసిపోయిన కండరాలకు ఈ బాల్ రిలాక్సేషన్‌ని అందిస్తుంది. అలాగే కండరాలు బిగుసుకుపోయిన, నొప్పిగా అనిపించిన శరీర భాగాలకూ ఇది ఉపశమనం కలిగిస్తుంది. ఇందుకు చేయాల్సిందల్లా ఈ బాల్‌తో ఆయా ప్రదేశాల్లో ప్రెస్ చేయడమే! ఉదాహరణకు.. పాదాల్లో నొప్పిగా అనిపిస్తే.. బాల్‌ని అరికాలి కింద ఉంచి గుండ్రంగా, ముందుకు-వెనక్కి కాసేపు అనడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. రక్త ప్రసరణ మెరుగై అక్కడి కండరాలు కూడా రిలాక్సవుతాయి. అయితే ఈ బాల్స్‌లోనూ చిన్నవి, పెద్దవి దొరుకుతాయి. ఆయా శరీర భాగాల్ని బట్టి ఆయా సైజుల్లో ఉండే బాల్స్‌ని ఉపయోగించచ్చు.

### స్ట్రెచ్ స్ట్రాప్

నొప్పిగా అనిపించిన శరీర భాగాల్ని కాస్త లాగితే ఎంతో ఉపశమనం కలుగుతుంది. వర్కవుట్‌తో అలసిన శరీర భాగాలకూ ఇలాంటి ఉపశమనాన్ని అందించాలంటే 'స్ట్రెచ్ స్ట్రాప్' టూల్ ఉపయోగించాల్సిందే! సాగే గుణం కలిగిన ఇది ప్లెయిన్‌గా లేదంటే మధ్యమధ్యలో బొడిపెల మాదిరిగా ఉండే బ్యాండ్‌ను పోలి ఉంటుంది. చేతులు, కాళ్లు, పాదాలు, నడుం.. భాగాల్లో నొప్పిగా, కండరాలు పట్టేసినట్లుగా అనిపిస్తే ఈ బ్యాండ్‌ని ఆయా భాగాల్లో ఉంచి.. చేతులతో సాగదీయచ్చు. తద్వారా ఆయా భాగాలపై ఒత్తిడి పడి.. రిలాక్సవుతాయి. ఇక బొడిపెల్లాంటి బ్యాండ్స్ ఆయా శరీర భాగాలకు రక్తప్రసరణను మెరుగు పరచడంలో సహకరిస్తాయి. ఇక మరికొన్ని డబుల్ బ్యాండ్స్‌లా ఉండి మధ్యమధ్యలో గ్యాప్స్ మాదిరిగా ఉంటాయి. వాటిలో చేతులు, పాదాల్ని ఉంచి స్ట్రెచ్ చేస్తే స్లిప్పవకుండా ఉంటుంది.

వీటితో పాటు నీళ్లు ఎక్కువగా తాగడం, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం.. వంటి చిట్కాలు కూడా వ్యాయామం తర్వాత త్వరగా కోలుకునేలా చేస్తాయంటున్నారు నిపుణులు.

## బాల మధుమేహం ముప్పును ముందే గుర్తించే రక్త పరీక్ష

రక్త పరీక్షతో మధుమేహాన్ని గుర్తించటం తెలిసిందే. మరి మధుమేహం వచ్చే అవకాశాన్నీ ముందే పసిగడితే?అలాంటి కొత్త రక్త పరీక్షనే రూపొందించారు కింగ్స్ కాలేజ్ లండన్ పరిశోధకులు.రక్త పరీక్షతో మధుమేహాన్ని గుర్తించటం తెలిసిందే. మరి మధుమేహం వచ్చే అవకాశాన్నీ ముందే పసిగడితే?అలాంటి కొత్త రక్త పరీక్షనే రూపొందించారు కింగ్స్ కాలేజ్ లండన్ పరిశోధకులు. ఇది రక్తంలో కొవ్వు రకాల ఆధారంగా మధుమేహం, కాలేయ జబ్బు, గుండె సమస్యల వంటి జీవక్రియ జబ్బుల గురించి ముందుగానే హెచ్చరించటానికి, చర్యలు తీసుకోవటానికి తోడ్పడుతుంది. శరీరంలో జరిగే వివిధ జీవక్రియల్లో కొవ్వులు మరింత సంక్లిష్ట పాత్ర పోషిస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. బరువుతో నిమిత్తం లేకుండా కొన్ని ప్రత్యేక కొవ్వు అణువులు అధిక రక్తపోటు, ఇన్సులిన్ నిరోధకత వంటి ముప్పులకు కారణమవుతున్నాయనీ కనుగొన్నారు. మాస్ స్పెక్ట్రోమెట్రీ పరికరం సాయంతో వేలాది రకాల కొవ్వులను విశ్లేషించే ఈ రక్త పరీక్ష జీవక్రియ జబ్బులతో సంబంధం గల కొవ్వు అణువులను కచ్చితంగా గుర్తిస్తుండటం విశేషం. ఇప్పటికే ఆసుపత్రుల్లో రక్తంలోని ప్లాస్మాను పరీక్షించే పరికరాలున్నాయి. అందువల్ల ఈ కొత్త విధానాన్ని అమలు చేయటం తేలికేనని, దీంతో పిల్లల్లో మధుమేహం వంటి జబ్బుల లక్షణాలను ముందే గుర్తించటానికి వీలవుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. ఈ పరీక్ష సామర్థ్యాన్ని గుర్తించటానికి 1,300 మంది ఊబకాయుల మీద అధ్యయనం నిర్వహించారు. వీరిలో 200 మందికి జీవనశైలి మార్పుల చికిత్సను సూచించారు. ఏడాది తర్వాత వీరిలో మధుమేహం ముప్పు, ఇన్సులిన్ నిరోధకత, అధిక రక్తపోటుకు కారణమయ్యే కొవ్వు సూచికలు తగ్గటం గమనార్హం. అదీ శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ)లో ఎలాంటి మార్పులు లేకపోయినా కూడా. అందుకే కొవ్వుల తీరు మీద జన్యుపరమైన అంశాలు ఎలా ప్రభావం చూపుతున్నాయో, జీవక్రియ జబ్బుల్లో వాటి పాత్ర ఏంటో తెలుసుకోవటం మీదా పరిశోధకులు దృష్టి సారించారు.



# యువత అన్ని రంగాల్లో ముందుండాలి

## వాలీబాల్ ముగింపు కార్యక్రమంలో ఏఎస్పి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 03,(సాక్ష్యం న్యూస్ ), ఏజెన్సీ ప్రాంతంలో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ అన్నారు. సోమవారం దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో నాలుగురోజుల పాటు ములకలపాడు క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి




వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు .దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ సారథ్యంలో పోలీస్ శాఖ తప్పున ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా భవిష్యత్తులో కూడా వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పోలీసు శాఖ తరపున వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించడంతో పాటు, నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారికి కావలసిన సౌకర్యాలను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న కొత్త మారేడుబాక ,రెండవ బహుమతి గెలుచుకున్న అంజుబాక టీం లకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సిఐ రమేష్,ఇన్స్పెక్టర్స్ అశోక్,ఎస్సైలు వెంకటప్పయ్య,కేశవ, తదితరులు ,పాల్గొన్నారు.

# హైకోర్టు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా జెట్టి సల్మాన్ రాజ్..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 03,(సాక్ష్యం న్యూస్) హైకోర్టు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా జెట్టి సల్మాన్ రాజ్ నియమితులయ్యారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది జెట్టి సల్మాన్ రాజ్ ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేసినట్లు తెలిపారు.నా నియమానికీ సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , తుమ్మల నాగేశ్వరావు, మహాబూబా బాద్ ఎం పి పోరిక బలరాం నాయక్ ,భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. తనకు గుర్తింపు రావడానికి మొదటి నుంచి తన వెన్నంటే ఉంటు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అంధించిన టి పి సి సి రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

### సల్మాన్ రాజుకు శ్రీనివాస్ అభినందనలు..

ఆదినుంచి అంధరితో స్నేహపూర్వకంగా మెలుగుతు , సామాన్యుడికి కూడా న్యాయం అందేలా కృషి చేస్తు ధనార్జనకు విలువ ఇవ్వక, ప్రతి పేదవాడికి సమానమైన చట్టపరమైన సహాయ సహకారులు అంధిస్తు సౌమ్యుడిగా మన్ననలను పొంది భద్రాచలం కోర్టు లో విధులు నిర్వహిస్తూ ఉన్నత స్థానానికి చేరుకున్న తన మిత్రుడు జెట్టి సల్మాన్ తెలంగాణ హైకోర్టు లో ప్రభుత్వ అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులవ్వడం అభినందిచదగ్గ పరిణామంగా హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి03,( సాక్ష్యం న్యూస్ ) ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ విద్యాచందన , పంచాయతీ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ రెవెన్యూ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ



ప్రణాళిక బద్ధంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలన్నారు. పంచాయతీ రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.50 దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అశ్వరావుపేట మున్సిపాలిటీగా రూపాంతరం చెందినందున మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కావలసిన లాగిన్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట అదనపు లాగిన్ల ద్వారా అధికారులు సమన్వయంతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు.

# ఆయకట్టు చివరి వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 02,(సాక్ష్యం న్యూస్ ), చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు .సోమవారం యాసంగి సాగు నీటి సరఫరా ,




గురుకులాల సందర్శన,నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలనీ,ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు.రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలన్నారు.యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలనీ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా



సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాల న్నారు.రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్సి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపీడీసీఎల్ మహేందర్, సంబంధిత అధికారులు, తదిత రులు,పాల్గొన్నారు.

# హత్యకేసును ఛేదించిన మణుగూరు పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 03, (సాక్ష్యం న్యూస్) మణుగూరు మండలం లో దుర్గా కంపెనీ లో పనిచేసే యువకుడి హత్య కేసు మిస్టరీ ని పోలీసులు చేదించి నిందితుడిని అరెస్టు చేశారు. సోమవారం మణుగూరు డిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, సిఐ సతీష్




కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, ఎస్సై రంజిత కుమార్ ,నిందితుడి వివరాలు వెల్లడించారు.
ఫిబ్రవరి 27 న రాత్రి మణుగూరు దుర్గా ఓసి కంపెనీ లో మెకానిక్ హెల్పర్ గా పనిచేయుచున్న మధ్యప్రదేశ్ కు చెందిన ముని ప్రసాద్ విశ్వకర్మ క్యాంపు సమీపంలో హత్యకు గురి అయిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై 28.2.2025 దుర్గా కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో క్యాంపు చుట్టుపక్కల అనుమానితుల ఆధారాల కోసం వెతకడం జరిగిందన్నారు. ఎస్సై ప్రసాద్, రంజిత్, ట్రైని ఎస్సై మనీషా లతో మూడు బృందాలుగా ఏర్పడి చుట్టుపక్కల బెల్ట్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల లో మృతుడు తిరిగిన చోట్ల సీసీ కెమెరాలలో అనుమానితుల గురించి వెతకడం జరిగిందనీ తెలిపారు.ఈ క్రమంలో మార్చి 2 న ఈ కేసులో అనుమానితులు గా ఉన్న గుజరాత్ రాష్ట్రానికి చెందిన పరమ్ వినోద్ సింగ్(19) మహదివ్య గ్రామం, గోగాంబ మండలం, గుజరాత్ (పంచ మహా జిల్లా) గుజరాత్ (రాష్ట్రం) తగిన ఆధారాలతో విచారించగా అతడు నేరాన్ని ఒప్పుకోవడం జరిగిందన్నారు 27.02.25 రాత్రి 7 గంటలకు నేరస్థుడు మృతుడు తమ డ్యూటీ ముగించుకొని మణుగూరు పూల మార్కెట్ ఏరియాలో బెల్ట్ షాపులో మద్యం , ఫ్రైడ్ రైస్ తీసుకొని క్యాంపు దగ్గరలో గల కాలువలో మద్యం సేవిస్తుండగా ఇద్దరి మధ్యలో వాగ్వాదం జరిగి కోపోద్రిక్తుడైన వినోద్ సింహ మద్యం మత్తులో ముని ప్రసాద్ తలపై బలంగా మోదడం వలన ముని ప్రసాద్ అక్కడికక్కడే చనిపోయాడు.ఇట్టి కేసును చేదించిన ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తో పాటు అతనికి సహకరించిన ఎస్సైలు ప్రసాద్, రంజిత్ ట్రైనీ ఎస్ఐ మనీషా సిబ్బంది వీర, షమీం, రామారావు లను డీఎస్పీ అభినందించారు.

# గ్రామ బహిష్కరణ బహిష్కరణ బాధాకరణం బిజెపి నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 03, (సాక్ష్యం న్యూస్) మణుగూరు మండలం అన్నారం గ్రామంలోని ఇతర మతాల సంఘాలు హిందు కుటుంబాన్ని మత బహిష్కరణ, కుల బహిష్కరణ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సోమవారం అన్నారం గ్రామంలో దానధర్మ ట్రస్ట్ చైర్మన్ బాధితురాలు గంట రాధా వారి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమే ఈ ఘటనకు సంబంధించిన వివరాలు



వెల్లడించారు. వారికి మద్దతుగా విశ్వహిందూ పరిషత్ మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ ఓరుగంటి సురేష్ కుమార్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సంఘటన కార్యదర్శి చిట్టెం శెట్టి లక్ష్మయ్య, అశ్వాపురం మండలం ధర్మ రక్షక్ చింతల నరేష్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సామాజిక సమరసత గుడ్ల రాజు, బీజేపీ పినపాక నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఉన్నం బిక్షపతి, బిజెపి మండల కౌన్సిల్ నెంబర్ లింగంపల్లి రమేష్ మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మా గ్రామంలో 80 కుటుంబాలు క్రిస్టియన్ కుటుంబాలు 20 కుటుంబాలు హిందూ కుటుంబాలు ఉన్నాయని, రెండు చర్చిల ఫాదర్లు ఈ 20 కుటుంబాలను బలవంతంగా మతమార్చిడి పలు విధాలుగా బెదిరింపులకు పాల్పడుతున్నారని వారికి అండగా నిలబడిన నన్ను ప్రాణాలతో ఉండనీయమని, మాకు వ్యతిరేకంగా గ్రామంలో రామాలయం నిర్మాణం చేపట్టినందుకు నన్ను గ్రామ బహిష్కరణ చేశారని ఊర్లో కూరగాయలు, కిరాణా సరుకులు ఎవరు మాకు ఇవ్వట్లేదని, మాఇంటికి పనివారు కూడా ఎవరు రాకుండా నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు.ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలియజేశారు. అధికారులు గ్రామసభ నిర్వహించి నాకు తగిన న్యాయం చేయకపోతే నాకు ఆత్మహత్య శరణ్యమని మీడియాకు తెలిపారు. అనంతరం ఓరుగంటి సురేష్ మాట్లాడుతూ గ్రామ బహిష్కరణ చట్టరీత్యా నేరమని వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే విశ్వహిందూ పరిషత్ తరపున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామనీ తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాటాలు చేయాలి

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య

### జనగాంలో సభ్యత్వ నమోదు ప్రారంభం


జనగామ, మార్చి 03(సాక్ష్యం న్యూస్): తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ఏ విధంగానైతే ఏకమై పోరాడారో అదే స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు మేలు కంటే కీడే ఎక్కువగా జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జర్నలిస్టులు సమస్యలపై సమిష్టిగా పోరాటాలకు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మొదటి సభ్యత్వంను నీల నరేశ్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి



విజయ్ కుమార్, కార్యదర్శి కొలుపుల వివేకానంద, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడు భాస్కర్, నాయకులు జానకి రాములు,నాసగోని శ్రీనివాస్, చింతకింది కృష్ణమూర్తి, మంగ శంకర్,బొడ్డు రంజిత్,గుండా రాజు, గూడూరు కరుణాకర్,గూడూరు లెనిన్,బొడ్డు పవన్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ ఆఫీసర్ల కలెక్షన్ కింగ్‌లా?

సాక్షం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లామార్చ మూడును కొండాపూర్ మండలంలోని పలు గ్రామాలలో కరెంటు సమస్యలు తలెత్తే కాసుల వర్షం కురిపిస్తేనే కరెంట్ ఆఫీసర్లు పనిచేస్తున్నారని రైతులు గ్రామాల్లో ప్రజలు లబోదిబోమంటున్నారు. పొలాల్లో స్తంభాలు ఒరిగిన విద్యుత్ వైర్లు వేలాడుతున్న అవి తొలగించాలంటే



అయిదు వేల నుండి పది వేలు ఇవ్వాల్సిందేనని లేదంటే పనులు చేయమని లైన్మెన్ లో కరెంట్ ఆఫీసర్ల బినామీలు అడుగుతున్నారని కరెంటు లైన్ మెన్ లకు చెల్లించాల్సిందేనని మల్లేపల్లి చర్ల గోపులారం లోని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాల్లో ఉన్న వైర్లను తొలగించాలని అధికారులను వేడుకున్న ఫలితం శూన్యంగా ఉంటుందని గ్రామాల్లో కరెంట్ ఆఫీసర్ల ప్రైవేటు వ్యక్తులకు డబ్బులు చెల్లిస్తేనే పనులు ముందుకు సాగుతాయని రైతులు వాపోతున్నారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు చెడిపోయిన కనీసం వేయి నుండి 2000 వరకు చెల్లించాల్సిందేనని గ్రామాల్లో విద్యుత్ స్తంభాల నుండి ఇంటి కనెక్షన్లు మరమతులకు నోచుకున్నప్పుడు లైన్మెన్ లకు ఫోన్ చేసి సరి చేయాలని కోరితే గ్రామాల్లో తమ ప్రైవేటు వ్యక్తులకు అయిదువేలు చెల్లించాలని చెప్పడం గమనార్హం. కరెంట్ ఆఫీసర్ల తీరుతో గ్రామాల్లో రైతులు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో ఇదే తంతు కరెంట్ ఎల్పర్ నుండి అధికారుల లైన్ మేన్ వరకు జరుగుతున్న ఉన్నతాధికారుల ప్రేక్ష పాత్ర వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా శాఖ ఉన్నతాధికారు స్పందించి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న కరెంట్ ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని రైతులు, పలు గ్రామాల ప్రజలుడిమాండ్ చేస్తున్నారు.

# పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు

మెదక్ జిల్లా ప్రతినిధి 3 మార్చ్ సాక్ష్యం : సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్



మాచారం ,రాంపూర్ ఏరియాలో గల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే ఎం .న్ .కెనాల్ కాలువను మరియు దానికి సంబంధించిన పిల్లకాలుల ద్వారా పంట పొలాలకు అందించే సాగునీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదల శాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు. ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు. వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. జనవరి 15 నుండి ఏప్రిల్-చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందని , చెప్పారు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం !

### బీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ !!

సాక్ష్యం న్యూస్, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు మరణించిన విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. జోగు రాములు వారి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే





మన గ్రామానికి అపూర్వమైన సేవలందించి అందరి గుండెల్లో చిరుప్రాయంగా నిలిచిన పారిశుద్ధ కార్మికురాలు రెడ్డిపల్లి రామవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య . బండారి సాయికిరణ్ గుల్లయ్య గారి కిష్టయ్య బోను లింగం పిల్లి సత్తయ్య బోను శ్రీనివాస్ కొత్తపల్లి నాగరాజు బండారి శ్రీకాంత్ ఆంధ్ర వెంకటేష్ . తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పిజెపిఎస్ 8 వ వార్షికోత్సవం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) : పాకాల పత్రిక విలేకరుల పరస్పర సహకార సంఘం 8 వ



వార్షికోత్సవం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో సంఘం అధ్యక్షుడు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు.నర్సంపేట ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టుల అభివృద్ధే లక్ష్యంగా గత 8 సంవత్సరాలు జర్నలిస్టుల పరపతి సహకార సంఘం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు.ఒకరికొకరు పరస్పరం సహకారం చేసుకుంటూ ముందుపోవాలని ఈ సందర్భంగా సూచించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

### ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక :

పాకాల పత్రిక విలేకరుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీని ఎన్నికల అధికారులుగా పోడేటి అశోక్ కసర్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా కోదాటి గోపాలకృష్ణ కార్యదర్శిగా రడం శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా పాలంద సత్యనారాయణ, కోశాధికారిగా సామల అనిల్ కుమార్,సహాయ కార్యదర్శిగా కందుల శ్రీనివాస్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా వేములపల్లి వెంకటరామయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పిట్టల కుమారస్వామి శీలం రమేష్ వడ్లకొండ పవిత్రన్ గౌడ్ తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్ కర్ర వెంకటరెడ్డి మచ్చిక రమేష్ గౌడ్ పెండెం శివానంద్ జూలూరి హరిప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యంకేసు నమోదు!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామానికి పవిత్ర ( 19) సంవత్సరాల వివాహిత అదృశ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పవిత్ర (19) అనే వివాహిత సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల వద్ద ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులు ఆదేశించారు

మెదక్ జిల్లా ప్రతినిధి 3 మార్చ్ సాక్ష్యం

సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్,తో కలిసి రంజాన్ మాసం పండుగ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్&బి, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద చెత్త డబ్బాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు



పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అలాగే దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. మతపెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా ఏదైనా సమస్యలు ఏర్పడినట్లయితే ఆ నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో ఆర్డీఓలు మెదక్ ఆర్డిఓ రమాదేవి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జమ్మల నాయక్ మునిసిపల్ కమిషనర్, సంబంధిత ఇతర శాఖల అధికారులు మత పెద్దలు, పాల్గొన్నారు.

# రోడ్ల నిర్వహణను ఎమ్మెల్యే, ఎంపీ పట్టించుకోకపోవడం వెనుక కారణమేంటి?

### రోడ్ల నిర్వహణ బాధ్యత ఎన్ హెచ్ కాంట్రాక్టర్ దే

### వెంటనే పనులు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున రాస్తారోకో

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హెచ్చరిక

నారాయణఖేడ్ మార్చ్ 3( సాక్ష్యం న్యూస్ )

నారాయణఖేడ్ బీఆర్ఎస్ కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 353 కోట్ల రూపాయలతో మంజూరు చేయించిన నారాయణఖేడ్ – బీదర్ 161బి జాతీయ రహదారి పనులపై మండిపడ్డారు. జాతీయ రహదారి పనులు చేపడుతున్న కాంట్రాక్టరే నారాయణఖేడ్ పట్టణంతో పాటు సంబంధిత రూట్లోని రహదారులను మెరుగుపర్చాల్సి ఉంటుందన్నారు. పట్టించుకోవడం లేదన్నారు. పట్టణంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎమ్మెల్యే, నారాయణఖేడ్ నుండి మనూరు వరకు కొనసాగుతున్న ఎన్ హెచ్ 161బి రోడ్డు పనులు సైతం సక్రమంగా చేయని కారణంగా ప్రజలు ఇిబ్బందులు పడుతున్నారన్నారు.



ఈమేరకు టెండర్ నిబంధనలు ఉ ంటాయన్నారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం నారాయణఖేడ్ పట్టణంలోని రోడ్ల నిర్వహణను ఎంపీ ఎన్ హెచ్ కాంట్రాక్టర్ వద్ద కమిషన్లు తీసుకోవడం వల్లనే కాంట్రాక్టర్ నిర్వహణ పనులు చేపట్టడం లేదని ఆరోపించారు. రోడ్డు పనులను బిట్ల వారీగా పూర్తి స్థాయిలో చేపట్టాల్సి ఉండగా నెలల తరబడి జాప్యం చేస్తుండడంతో వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయన్నారు. వారం రోజుల్లోగా నారాయణఖేడ్ పట్టణంలోని రోడ్ల నిర్వహణ పనులతో పాటు జాతీయ రహదారి పనులు వేగవంతం చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తామని మాజీ శాసన సభ్యులు భూపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్లు అభిషేక్ షెట్కార్, విఠల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, మండల పార్టీ ఉ పాధ్యక్షులు నర్సింలు యాదవ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్లేశం, మాజీ సర్పంచ్ సంగప్ప తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ అభివృద్ధి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ అభివృద్ధి త్వరలో టూరిజం హబ్ గా వరంగల్ ను తీర్చిదిద్దుతామని ఎంపీ,ఎమ్మెల్యేలు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు తెలిపారు. ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కలిసి హన్మకొండ ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు అనుమతులు తీసుకురావడం కోసం



వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన తరుణంలో వరంగల్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సందర్భంగా హనుమకొండ డిసిసి భవన్ నందు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యేలు కావ్య, మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సహచర కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్ పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు మామునూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్ కు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపి మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపిందన్నారు. 10 సంవత్సరాల్లో సిటీలో అండర్ డ్రైనేజ్ తీసుకురాని మీరు ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ ఎయిర్ పోర్ట్ తీసుకు వచ్చినం అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. పది సంవత్సరాలు బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వం కలిసి అధికారంలో ఉండి ఎయిర్ పోర్ట్ ఎందుకు తీసుకు రాలేదో ముందుగా ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.వరంగల్ నగర అభివృద్ధిలో పదేళ్లలో తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు.బీఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న సెంట్రల్ జైలు ను కొలగొట్టి ఎమ్మెల్యే కోసమే 24 అంతస్తుల భవనంతో ఆసుపత్రి పనులు నిర్మాణం చేస్తోందని ఆరోపించారు.ఎన్నికలకు ముందు మేము హామీ, ఏ.పి. ఎన్నికలు అయిపోయాక ఆ హామీని నెరవేర్చాం. భూసేకరణ చేయడం కోసంగా చేయడానికి 205 కోట్లు ఇచ్చి జి.ఓ. విడుదల చేసాం అని గుర్తు చేశారు. ఎయిర్ పోర్ట్ తో పాటుగా అవుటర్ రింగ్ రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక బిజేపి బిఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోంది. రేవంత్ రెడ్డి కృషి వల్లనే మామునూర్ ఎయిర్ పోర్ట్ వచ్చిందన్నారు.ఇప్పుడు కాజీపేట్ కు రైల్వే డివిజన్ తేవడానికి ఢిల్లీ కి వెళ్తున్నాం.ఎయిర్ పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసిందని గుర్తు



చేశారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ ను సిద్ధం చేయాలని ఎయిర్ పోర్టు అథారిటీకి రోడ్లు భవనాల శాఖ లేఖ రాసిందన్నారు. మామునూర్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్ పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉందన్నారు.ఇంకా అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్ వే విస్తరణ టెర్మినల్ బిల్డింగ్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు భవనాల శాఖ వెల్లడించిందన్నారు.నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్టు నడుస్తున్న ఈ విమానం ఎగరనుందని హర్షం వెలిబుచ్చారు. ఢిల్లీ లో అంబేద్కర్ బొమ్మ తీసివేయడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. మా నాయకులు గ్రౌండ్ నుండి వచ్చారు. విద్య, వైద్యం మీద కూడా చాలా ఇంట్రెస్ట్ చూపెడుతున్నాము. రైతు రుణమాఫీ అన్నీ చేస్తున్నాము. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అస్తులు కూడా బెట్టుకున్నారని విమర్శించారు.మా సీఎం, డిప్యూటీ సీఎం మంత్రులు ఒక గొప్ప నిబద్ధతో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.





# కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

కోదాడ మార్చి 3(సాక్షం)

కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లోని ఎల్ఐసి ఏజెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కౌలు రైతు సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడానికి గ్రామ సభలను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కూడా రైతులతో పాటుగా కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని అని తీర్మానం చేసామన్నారు. మన రాష్ట్రంలో 60 లక్షల ఎకరాలకు పైగా పత్తి పంటను సాగు చేస్తున్నారు . ఇందులో గణనీయంగా పత్తి పంటను కౌలు రైతులు కూడా సాగు చేస్తున్నారన్నారు. ఈ పత్తి పంటకు వచ్చే గులాబీ రంగు రోగాన్ని నిరోధించడానికి లక్నోలో ఉ న్నటువంటి నేషనల్ బొటానికల్ రీసెర్చ్ సెంటర్ ఒక మంచి టెక్నాలజీని కనిపెట్టింది అన్నారు. ఈ టెక్నాలజీని అంకుర్ అనే కంపెనీ తనను కలుపుకొని డెవలప్ చేయాలని కోరాం ఉంది. దానికి కేంద్ర ప్రభుత్వం యుపి ప్రభుత్వం అందుకు సిద్ధం కావద్దు అన్నారు. ఎందుకు అంటే గతంలో బిటి వన్, బీటీ టు వీటిని తయారుచేసిన మానుసెంటు కంపెనీ బి1 బిటి టు వలన రైతులు దారుణంగా నష్టపోయారని అన్నారు. పురుగులను నియంత్రించేటువంటి బి1 బి2 లో లేకపోయింది. ఇప్పుడు లక్షల సంఖ్యలో ఉన్న రైతులకు గొప్ప ఊరటగా లక్నోలో ఉన్నటువంటి బొటానికల్ రీసెర్చ్ సెంటర్ లో తయారుచేసిన ఈ విత్తనం తీసుకువచ్చి హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో విత్తన ఉత్పత్తి చేసి రైతులకు తక్కువ ధరలలో విత్తనాలను అందించాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ న్నామన్నారు. ఈ రాష్ట్రంలో దేశంలో రైతు సృష్టించే 70% సంపదను విత్తనాలను సృష్టించే కంపెనీలు, ఎరువుల కంపెనీలు, వ్యవసాయ యంత్ర పనిముట్ల కంపెనీల కు పోతా ఉన్నట్లు కనిపిస్తుంది అన్నారు. రైతులకు 30 శాతం మాత్రమే అందుతుంది అని బిరోపా స్వచ్ఛంద సంస్థ ఓఈసీడి వక్తం చేసింది. ఈ 70 శాతం ప్రైవేట్ కంపెనీల దోపిడీ చేయకుండా మార్కెట్ నియంత్రణ చట్టం, విత్తన చట్టం కూడా తీసుకొని రావాల్సిన అవసరం ఉంది అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, అదేవిధంగా రైతు బీమా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 13 సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా కౌలు రైతులు ఉ న్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కౌలు రైతులను రైతులను రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలి అని వ్యవసాయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ కొప్పోజ్ సూర్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి అన్నపురెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లి ప్రసాద్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీను జిల్లాప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య బెజవాడ వెంకటయ్య ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామారావు కొత్తగూడెం అధ్యక్షులు నెహ్రూ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బండమీద వెంకటయ్య రైతులు నరసింహారెడ్డి యలమంద నాగేశ్వరావు సంజీవరెడ్డి నరసయ్య దాసజోయినరామయ్య వెంకయ్య పాపిరెడ్డి తదిత రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారుల సేవలు అభినందనీయం

ములుగు ప్రతినిధి మార్చి 03 (సాక్ష్యం న్యూస్)
పోలీస్ అధికారుల సేవలు అభినందనీయం అంటూ సోమ వారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. అక్రమ గోవులను తరలిస్తున్న మూటను పట్టుకున్నందుకు ఎస్ఐ సిఐలను సన్మానించిన ములుగు జిల్లా ఏటూరు నాగారంమండలం భారతీయ జనతా పార్టీ





అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం వై జంక్షన్ పరిధిలో గత రెండు రోజుల కిందట చత్తిస్గడ్ చర్ల నుంచి అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్నందుకు గాను సీఐ అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్ వారిని చాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు గండేపల్లి సత్యం జిల్లా కౌన్సిలర్ నెంబర్ గద్దల హరిబాబు మండల ప్రధాన కార్యదర్శులు గద్దల ప్రణయ్ కర్నే సంపత్ మాజీ మండల అధ్యక్షుడు గాడి చర్ల రాజశేఖర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎలుక పెల్లి శ్రీను యువ మోర్చా మండల అధ్యక్షుడు పెయ్యల రాకేష్ గడ్డం శ్రీధర్ బొల్లె శ్రీను లొట్ట పిట్టల అజిత్ బోడరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోయ అడవి గ్రామాలకు వసతులు కల్పించాలి

### మండల అధ్యక్షుడు చితమట రఘు

ములుగు ప్రతినిధి మార్చి 03(సాక్ష్యం న్యూస్):
గుత్తి కోయ అడవి గ్రామాలకు కనీస వసతులు ఐటీడీఏ అధికారులు





కల్పించాలిని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు కోరారు గోత్తికోయ గుడాలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఐటిడిఏ .ఏస్ ఓ కి గ్రామస్తులతో కలిసి వినతి పత్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో సోమ వారం అందించారు. గోత్తికోయగూడెం వాసుల సమస్యలు ఐటీడీఏ ఏస్ ఓ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారిస్తమన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మేస్త్రి ల దే కీలకపాత్ర: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,మార్చి 03, (సాక్ష్యం న్యూస్),
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇండ్ల






నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ న్యాక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, గట్టితనం ఉండేలా, వ్యయాన్ని తగ్గించేలా, ఇంటి నిర్మాణ సామగ్రి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై మేస్త్రీలకు శిక్షణ ఇస్తున్నారన్నారు. పేదలకు తక్కువ ఖర్చుతో పటిష్ఠంగా, పూర్తి భద్రతతో ఇండ్లు ఎలా నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటిని 400 చదరపు అడుగుల లోపు నిర్మించాలని సూచించారు. ప్రభుత్వం అందజేసే రూ. 5లక్షలతో క్వాలిటీతో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నాలుగు దశల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతగా బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత రూ. లక్ష , రెండవ విడతగా గోడల నిర్మాణం పూర్తి అయిన తర్వాత రూ .లక్ష 25 వేలు, మూడవ విడత స్లాబ్ పూర్తయిన తర్వాత రూ .లక్ష 75 వేలు మరియు నాల్గవ విడతగా ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత రూ. లక్ష మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. పేదలకు నిర్మించే ఇండ్లను నాణ్యంగా దృఢంగా నిర్మించాలన్నారు. ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేస్త్రీలకు టీ షర్ట్ లు, హెల్మెట్, బ్యాగు పంపిణీ చేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మంది మేస్త్రీల కు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మెప్మా పి డి రాజేష్, న్యాక్ అధికారి హెప్సిబా , ఇన్స్ట్రక్టర్ కరుణాకర్, సంబంధిత అధికారులు , తదితరులు, పాల్గొన్నారు.

# మనసున్న మారాజు మా రేవంతు

**సీఎం హొదా మరిచి అలనాటి మిత్రులతో ముచ్చట్లు..**

**గురువులతోనూ మాటామంతి ...**

**ప్రత్యేక ఆకర్షణగా తైలం శంకర్ ప్రసాద్**

**ఎమ్మెల్యే మెఘారెడ్డి చొరవ పై ప్రశంసల జల్లు.**

**ముఖ్యమంత్రి స్నేహితురాలు వాకిట శ్రీదేవి**

వనపర్తి ప్రతినిధి సాక్ష్యం మార్చి3:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా వనపర్తి లో 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అయితే ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక కార్యక్రమాలతో పాటు నివాసమున్న వనపర్తి పట్టణంలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అద్దెకు నివాసం ఉన్న ఇంటి యజమానురాలు పార్వతమ్మ కుటుంబాన్ని ఆత్మీయ పలకరింపతో పాటు చిన్ననాటి స్నేహితులను, గురువులను సైతం ఆప్యాయంగా ఆత్మీయంగా పలకరించారు. ఎవరు ఊహించని రీతిలో సీఎం హొదాను పక్కనపెట్టి రెండు గంటలపాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం కోసమెరుపు. ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తన చిన్ననాటి మిత్రుడు వనపర్తికి రావడంతో తోటి స్నేహితులు మధురస్మృతులను పంచుకున్నారు. మనసున్న మారాజు రేవంతు అని కొనియాడారు. ఎమ్మెల్యే మేఘరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసి మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు మరోపక్క ఎమ్మెల్యే మేఘా రెడ్డి చూపించిన చొరవ పట్ల పలువురు ప్రశంసల జల్లులు



కురిపించారు. ఈ సందర్భంగా తైలం శంకర్ ప్రసాద్ మేనకోడలైన వాకిట శ్రీదేవి చే ముఖ్యమంత్రి కి శాలువాతో సన్మానం చేయించి పరిచయం చేశారు. ఈ సందర్భంగా వాకిట శ్రీదేవి మాట్లాడుతూ 1983-85 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల వనపర్తి నందు నాతోపాటు బైపిసి విద్యను అభ్యసించారన్నారు. ఆ రోజుల్లోనే ఆయనకు స్నేహితులు అంటే చాలా అభిమానం ఉండేదన్నారు. స్నేహితుల కోసం ఎంత దూరమైనా వెళ్లే వ్యక్తిత్వం, ధైర్యము పట్టుదల సంకల్పము ఆత్మవిశ్వాసంతో పరిస్థితులను సమస్యలను అధిగమిస్తూ ముందుకెళ్లేవారని గుర్తు చేశారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డాక రెండవ ముఖ్యమంత్రిగా మా స్నేహితుడు ఉండడం మంచి పనులు చేస్తుండటం ఆనందపడుతున్నామన్నారు. ఇదే క్రమంలో మేము 14 నెలలుగా తనని అభినందించడానికి సమయం కోసం వేచి చూసమని అది ఆదివారం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కి వెయ్యికోట్ల రూపాయల పనులలో భాగంగా తను చిన్ననాటి మిత్రులు కాలేజీ మిత్రులు అందరికీ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం వేదిక కల్పించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి క్యాంప్ ఆఫీసులో మంచి విందు భోజనం పెట్టించడమే కాకుండా, భోజన విరామ సమయంలో సుమారుగా రెండు గంటల సమయం మాతో కేటాయించి పేరుపేరునా అందరినీ పలకరిస్తూ 40 సంవత్సరాల కింద ఉన్న మా స్నేహితుడు రేవంతు సీఎం అయినప్పటికీ కూడా కించిత్ సీఎం హొదా చూపకుండా కాలేజీలో ఎలా ఫ్రెండ్స్ తో మాట్లాడేవారో అంతే ఆత్మీయంగా అభిమానంగా ఆప్యాయతగా మాట్లాడి మా అందరిని ఆనందపరిచాడన్నారు. మా జీవితానికి మరచిపోని మధురానుభూతులను అందించిన విషయంలో కూడా గొప్ప వ్యక్తిత్వాన్ని సింప్లిసిటీ ని ప్రదర్శించారాన్నారు.... మాతో కలిసి పంచుకున్న ఆప్యాయత, ఆనందము వెయ్యిసార్లు పొగిడినా సరిపోదన్నారు. మా స్నేహితుడు అప్పుడు గొప్ప వాడే ఇప్పుడు గొప్పవాడే అని మనసున్న ముఖ్యమంత్రి రుజువు చేసుకున్నాడన్నారు. నాకు మరో అరుదైన అవకాశాన్ని కల్పించి తనతో పాటు భోజనం చేస్తూ కొన్ని విషయాలను






చర్చించే అవకాశాన్ని మా ఫ్రెండ్ సీఎం కల్పించారు .నేను ఉపాధ్యాయురాలిగా మా విద్యార్థుల టెక్స్ట్ బుక్స్ క్వాలిటీని పెంచమని మరియు మాకు ఎన్నో ఏళు ్లగా ఆగిపోయిన జూనియర్ లెక్చరర్ల డైట్ లెక్చరర్ ప్రమోషన్లను ఇవ్వమని కోరడం జరిగిందన్నారు. అట్లాగే 20 ఏళ్లుగా ఆగిపోయిన పిఈటిల భాషా పండితుల అక్రిడేషన్ టీచర్స్ ల బదిలీలను చేసిన యువ ముఖ్యమంత్రిగా 23 వేల ఉ పాధ్యాయుల అభిమానానికి పాత్రుడైన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఇంకా చాలా విషయాలపై సరదాగా ముచ్చడించుకోవడం జరిగిందన్నారు. ఆదివారం రోజున మా జీవితానికి దీపావళి పండుగ వచ్చిన రోజుగా మా కుటుంబాలతో రక్తసంబంధీకులతో పండగ చేసుకున్న రోజు అన్నారు. ప్రస్తుతం నేను జడ్. పి. హెచ్. ఎస్ అన్నారంలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నా నేను వాకిట శ్రీదేవి తెలిపారు. ఈ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నందుకు గర్వపడుతూ సీఎం రేవంత్ కు అభినందనలు తెలియజేసారు. నా మేనమామ తైలం శంకర్ ప్రసాద్ కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా వనపర్తి లో పరిచయం అక్కర్లేని వ్యక్తి చొరవ తీసుకొని నాకు ఇంతటి అవకాశాన్ని కలిగించారని గుర్తు చేశారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. వారి కష్టానికి ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలో అయినా ఉన్నతమైన కార్పొరేట్ పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

## ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి కుమార్ అన్న,

### యూత్ రాష్ట్ర కార్యదర్శి దానసరి సూర్య.

ములుగు ప్రతినిధి మార్చి 03(సాక్ష్యం న్యూస్)
దివంగత ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య ములుగు జిల్లాలో కుమారస్వామి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం. అంటూ సేవలు కొనియాడారు. రాష్ట్రం అంతటా బి. ఆర్. ఎస్. గాలి వీచినపుడే కాంగ్రెస్ పార్టీ జెండాను ములుగు గడ్డ మీద ఎగురవేసిన ఘనుడు కుమారస్వామి. అని ఆయన సేవలు గుర్తూ చేశారు చిన్న నుండి పెద్దల వరకు అందరి నోట్లో నాలుకల, ములుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడు కుమారస్వామి నల్లెల్ల కుమారస్వామి కుమారుడు నల్లెల్ల భరత్ ని పరామర్శించారు. ములుగు జిల్లా కేంద్రంలోని దివంగత ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ పార్టీ అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి రెండవ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా సూర్య మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో రాష్ట్రం అంతట బి. ఆర్. ఎస్. పార్టీ గాలి వీచిన ములుగు గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసిన గొప్ప నాయకుడు కుమారస్వామి అని అన్నారు. ములుగు నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్తకు అందుబాటులో ఉంటూ చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరి మనసులో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్న మహా నాయకుడు కుమారస్వామిని అన్నారు. ఇప్పటికీ కుమారస్వామి లేని లోటు కాంగ్రెస్ పార్టీలో ఉందని, కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా నిలబడి సీతక్క ని ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించి గత రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ బారిన పడి మృత్యువాత పడ్డారని, వారి రెండవ వర్ధంతి సందర్భంగా వారి ఆశయాలను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న. పిసిసి వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు. నాయకులు రమేష్. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు



వెంకటకృష్ణ, ములుగు జిల్లా ఎస్. సి. అధ్యక్షులు దాసరి సుధాకర్, కార్మికశాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి మాజీ సర్పంచ్ ఎండి. అహ్మద్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మిర్చి పంటను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా

ములుగు. ప్రతినిధి మార్చి 03(సాక్ష్యం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు మండలంలోని కాసిన్దేవ్పేట దేవీపట్నం ఆయా గ్రామాల్లో మీ ఎండుమిర్చి కల్లాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎండి అంజాద్ భాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలోని సుమారు 25 వేల ఎకరాలలో మిర్చి పంట సాగు అవుతుందన్నారు. మిర్చి పంట ఎకరానికి సాగు చేయడానికి సుమారు



రెండు లక్షల పెట్టుబడి అవుతుంది అన్నారు. మిర్చి పంటకు అనేక తెగులు సోకి పెట్టుబడి రాక గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. కావున కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం మిర్చి పంటకు పెంటాకు 25 వేలు ధర చొప్పున కొనుగోలు చేసి రైతాంగమును ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా రైతాంగమును సమీకరించి ఆందోళన పోరాటాలను కుదురుతం చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. రైతు సంఘం బృందంలో రైతు నాయకులు తోట భాస్కర్ తోట నరసింహారావు. గొర్రెకుంట శ్రీకాంత్ కట్ల నరేష్. ప్రభాకర్ మహేందర్ మల్లేష్ మొండయ్య చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చీకటి కార్తీక్ ను సన్మానించిన ఈశ్వర్ బృందం

భద్రాద్రి కొత్తగూడెంప్రతినిధి, మార్చి 03, (సాక్ష్యం న్యూస్)
యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ను లక్ష్మిదేవిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జల్లారపు ఈశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సోమవారం ఈ



సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర ఐవైసి అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, సారథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు లాగా పనిచేయాలన్నారు. అనంతరం జల్లారపు ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమం లో జల్లారపు నిరంజన్, నవీన్ కృష్ణ, శేఖర్, శివ, రవి, ఈశ్వర్, గణేష్, తరుణ్ తదితరులు ,పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

**విద్యార్థులు సకాలంలో హాజరు కావాలి.**

**పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయాలి.**

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు ప్రతినిధి మార్చి 03(సాక్ష్యం న్యూస్)
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా



కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు 3793 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉ ండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారుల కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమికి షాక్

### పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం

విజయవాడ,మార్చి3(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. దాదాపు 11గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో ఎనిమిది మందిని ఎలిమినేట్ చేసిన అధికారులు.. విజేతను అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేశారు. మూడో స్థానంలో నిలిచిన పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా గాదె శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్‌ను సాధించి విజయం సాధించినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతున్నారు. రెండో రౌండ్ ముగిసే సరికి ఆయన 20,746 ఓట్ల మెజార్టీ సాధించారు. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710 ఓట్లు చొప్పున సాధించారు. రెండు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజాకు 20,746 ఓట్ల మెజార్టీ ఉంది. మొత్తంగా తొమ్మిది రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు. ఇకపోతే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఏడుగురి ఎలిమినేషన్ పూర్తయింది. పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం.. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు కు 7,272 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి రఘువర్మకు దాదాపు 6,900, విజయగౌరికి 5,900 ఓట్లు వచ్చాయి. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు, కూటమి అభ్యర్థి రఘువర్మలలో ఎవరైతే మ్యాజిక్ ఫిగర్ సాధిస్తారో వారిని విజేతగా ప్రకటిస్తారు. రెండో ప్రాధాన్యత ఓట్లు కూడా సరిపోకపోతే.. మూడో ప్రాధాన్యతకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అవ్వగా.. సాయంత్రం 5గంటల వరకు 1.05లక్షల ఓట్లను చెల్లుబాటైన, చెల్లుబాటుకాని ఓట్లుగా విభజించారు. ఇంకా మిగతావి వేరు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక అసలైన లెక్కింపు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో దాదాపు 700మంది కౌంటింగ్ సిబ్బంది మూడు షిఫ్టుల్లో పాల్గొంటున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు.

## పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ముందంజ

హైదరాబాద్,మార్చి3(సాక్ష్యం): ఖమ్మం- వరంగల్- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాంలో ప్రశాంతంగా కొనసాగుతోంది. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ముందంజలో ఉన్నారు. మొత్తంగా 23,641 ఓట్లు కాగా.. 494 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో శ్రీపాల్ రెడ్డి (పీఆర్‌టీయూ) 6,035 ఓట్లు, నర్సిరెడ్డి (యూటీఎఫ్) 4,820, హర్షవర్ధన్ (స్వతంత్ర అభ్యర్థి) 4,437, పూల రవీందర్ (స్వతంత్ర) 3,115, సరోత్తమ్ రెడ్డి (భాజపా) 2,289 ఓట్లు చొప్పున వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఫలితం కోసం ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టి.. ఇప్పటివరకు 13మంది అభ్యర్థులను ఎలిమినేట్ చేశారు. నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ - కరీంనగర్ టీచర్, గ్రాడ్యుయేట్ స్థానాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. తొలి ప్రాధాన్యత ఓట్లలో 50శాతం కంటే ఎక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థులను విజేతలుగా ప్రకటిస్తారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో విజేత తేలకపోతే రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు రెండు రోజులు పట్టే అవకాశం ఉంది.

## మూడు రాజధానులు ఆనాటి మా విధానం

### మండలిలో విపక్ష నేత బొత్స వెల్లడి

అమరావతి,మార్చి3(సాక్ష్యం): మూడు రాజధానులే ఆనాటి తమ ప్రభుత్వ విధానమని.. వీటిపైనే ఎన్నికలకెళ్తామంటూ గత ఎన్నికల ముందు వైకాపా ప్రకటించింది. ఇప్పుడు ఆ విషయంలో పునరాలోచనలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం కావడం, ప్రతిపాదిత మూడు రాజధానుల ప్రాంతాల్లోనూ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించడంతో తన విధానాలపై వెనక్కి తగ్గింది. మూడు రాజధానులే తమ పార్టీ విధానమని ఇప్పటివరకు గట్టిగా చెప్పిన ఆ పార్టీ నేతలు... ఇప్పుడు వెనక్కి తగ్గారు. రాజధానిపై తమ విధానాన్ని పునరాలోచించుకుంటామని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు. అప్పట్లో ఉన్న పరిస్థితులను బట్టి తాము మూడు రాజధానుల వైపు వెళ్లామని బొత్స అన్నారు. రాజధానిపై ఇప్పుడు తమ విధానం ఏమిటనేది చర్చించి చెబుతామని స్పష్టం చేశారు. ఈ అంశంపై పార్టీలో సమగ్రంగా చర్చించి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామన్నారు. అమరావతి శ్మశానంలా ఉందంటూ గతంలో తాను వ్యాఖ్యానించడం నిజమేనని అంగీకరించిన బొత్స.. ఆరేళ్ల క్రితం అప్పటి సందర్భాన్ని బట్టి అలా మాట్లాడానంటూ చెప్పుకొచ్చారు. శాసన మండలిలో ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాడీవేడి సంవాదం సాగింది.'మంత్రి అచ్చెన్నాయుడు నేను ఒకే ప్రాంతం నుంచి వచ్చాం. సుదీర్ఘ రాజకీయాలు చేసిన అనుభవం నాకు ఉందని అచ్చెన్నాయుడికి తెలుసు. మేం గాలికి వచ్చామని మంత్రి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం. ఆయన తన వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకోవాలని అన్నారు. 2014 - 19 ఇళ్లు కట్టిన వారికి మా ప్రభుత్వ హయాంలో బిల్లులు ఇవ్వలేదనడం అవాస్తవం. అర్హులైన లబ్దిదారులకు అందరికీ బిల్లులు ఇచ్చాం. అర్హత లేకుండా కట్టుకుని బిల్లులు కావాలన్న వారికి మాత్రమే ఇవ్వలేదు. కేవలం రాజకీయ ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం రాజకీయ కక్షతో ఇవ్వలేదని చెప్పటం సరికాదు. గత ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్నీ పథకాలు ఇచ్చింది. మా పార్టీ వాళ్ళకే పనులు, పథకాలు ఇవ్వాలని మా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని బొత్స అన్నారు.

## చికెన్ మేళాకు ఎగబడ్డ జనం

రాజమండ్రి,మార్చి3(సాక్ష్యం): బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు రాజమండ్రిలో చికెన్ మేళాకు అనుహ్య స్పందన లభించింది. చికెన్ వంటకాలను తినడానికి నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. మేళాలో వివిధ రకాల చికెన్ వంటకాలను ఏర్పాటు చేశారు. చికెన్ వంటకాలను ఆరగించడానికి నాన్ వెజ్ ప్రియులు ఎగబడ్డారు. చికెన్ హోల్ సేల్ అండ్ రిటైల్ వర్తక సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి ఆజాద్ చౌక్ సెంటర్లో ఈ చికెన్ మేళాను ఏర్పాటు చేశారు. చికెన్ 100 డిగ్రీల వేడిలో ఉడికించి తినడం వల్ల బర్డ్ ఫ్లూ మనిషికి వచ్చే అవకాశం లేదని తెలియజెప్పడానికి ఈ మేళా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్, గుడ్డు అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపిందని నిర్వాహకులు ఆవేదన చెందారు. పౌల్ట్రీ రంగానికి అపార నష్టం వాటిల్లిందని అన్నారు. చికెన్ మేళాకు అనూహ్యస్పందన రావడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా తెలుగు రాష్ట్రాల్లో చికెన్ అమ్మకాలు పడిపోయాయి.

# రాజధానిపై ఇక వడివడిగా అడుగులు

## అమరావతిపై తాత్సారంతో విపరీతంగా నష్టం

## జగన్ తీరుతో 30 ఏళ్లు వెనక్కి పోయిన ఎపి

అమరావతి,మార్చి3(సాక్ష్యం): రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. సరికదా మూడు రాజధానులు అంటూ కాలం గడిపారు. చివరకు రాజధాని రాష్ట్రంగా ఎపి గిలింది. ఈ క్రమంలో ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య కారణంగా అమరావతి పట్టాలకు ఎక్కుతోంది. అమరావతిలో వివిధ పనులు మొదలయ్యాయి. అక్కడ పెరిగిన ముళ్లకంప చెట్లను ఇటీవలే తొలగిచారు.టెండర్లు ఖరారు చేసి పనులను వేంగంగా కొనసాగించేలా ముందుకు సాగుతున్నారు. అద్భుతమైన రాజధానిని నిర్మిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. హైదరాబాద్, ముంబై నగరాల సరసన ఉండేలా చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ది 30 ఏళ్లు వెనక్కి పోయింది. అలాగే రాజధాని లేకుండా ఐదేళ్ల పాటు లాక్కు వచ్చారు. ఇంతకన్నా చరిత్రలో అద్భుతం ఉండదు. విభజన తరవాత ఎపికి ఉన్న వనరుల దృష్ట్యా ఎంతో అభివృద్దికి అవకాశం ఉన్నా.. సిఎం జగన్ వాటిని కాలరాసారు. ఉన్న అవకాశాలను ఉపయోగించుకోలేదు. రాజధాని అంటే ఏ రాష్ట్రానికైనా ఓ తలకాయ లాంటిది. కంప్యూటర్‌కు మదర్ బోర్డు లాంటిది. ఈ సత్యాన్ని విస్మరించి జగన్ అడుగులు వేయడంతో ఎపి అపప్రథను మూటగ్టటుకుంది. చేతికి ఎముక లేదన్నట్లుగా జగన్ డబ్బుల పందేరంతో ఓటు బ్యాంకును సృష్టించుకునే ప్రయత్నంలో అభివృద్దిని విస్మరించారు. చంద్రబాబును విమర్శించడం, విపక్ష నేతలపై కేసులు పెట్టడం ద్వారా జగన్ పురోగమించ లేకపోయారు. తండ్రి వైఎస్‌లో ఉన్న హుందాను కూడా పుణికి పుచ్చుకోలేక పోయారు. గత ప్రభుత్వానికి దూరదృష్టి లేదనడానికి రాజధానిని లేకుండా చేయడమేనని వేరుగా చెప్పనక్కర్లేదు. విశాఖకు రాజధానిని తరలించాలన్న ఆత్రుతతో విలాసవంతమైన భవంతులను నిర్మించుకున్నారు. నిజానికి అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖకు రాజధాని తరలించివుంటే పరిస్థితి మరోలా ఉండేది. అధికారంలోఎవరు ఉన్నా ప్రజాసంక్షేమం కోరి పాలన చేయాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో ఎపి కూడా 6వేల కోటలను కేటయింది. ఇక టెండర్లను ఫైనల్ చేయనుంది. నిజానికి... జగన్ సర్కారు అమరావతిని ఎప్పుడో అటకెక్కించింది. మధ్యలో మూడు రాజధానులను తీసుకొచ్చింది. న్యాయ వివాదాల నేపథ్యంలో... మూడు రాజధానుల చట్టాన్ని వెనక్కి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఏపీ రాజధాని అధికారికంగా అమరావతేనని కేంద్రం కూడా గుర్తించింది. ఈ క్రమంలో ఇంతకాలంగా గందరగోళం నడిచింది. మూడు రాజధానులు అంటూ చిచ్చు రేపారు. అమరావతి ముంపు ప్రాంతం కనుక, ఇక్కడ పెద్దగా కట్టడాలు ఏమీ లేవు కనుక, టిడిపి పార్టీ వారి భూములే ఉన్నాయి కనుక అంటూ.. దీరాలు తీస్తూ సమస్యను రాజేసారు. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం సరికాదు. జగన్ హయాంలో మంత్రులు, అధికార పార్టీ నాయకులు చేసిన ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ



తీవ్ర గందరగోళం నెలకొంది. రాజధానిని నాలుగుచోట్ల చేయాలని మరికొందరు తెరపైకి వచ్చారు. మొత్తంగా గందరగోళానికే జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఐదువేల ఎకరాల్లో రాజధాని నిర్మించవచ్చని 2015 మార్చిలో అమరావతి పర్యటనకు వచ్చిన సమయంలో అప్పటి ప్రతిపక్షనేతగా జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. రాజధానిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని, టిడిపిలో ఉన్న పెద్దలకు లబ్ది కలిగించే విధంగా వ్యవహరించారని, దీనిపై విచారణ జరపాలని ముఖ్యమంత్రి అయ్యాక ఆయన ప్రకటించిన విషయం విదితమే. అప్పటికే రాజధాని అమరావతిలో సుమారు 23 వేల కోట్ల రూపాయల విలువ చేసే పనులు వివిధ దశల్లో వున్నాయి. అమరావతి పరిధిలో టిడిపి నేతలు, ఆ పార్టీ అనుయాయులు కొందరు అప్పట్లో వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారన్న ఆరోపణలు కూడా వైకాపా పార్టీవారు చేస్తూ వచ్చారు. కానీ ఏదీ నిరూపించలేక పోయారు. పరిపాలనా కేంద్రమైన రాజధాని విషయంలో అస్పష్టత మంచిది కాదని కాలం రుజువు చేసింది. దీంతో పెట్టుబడి పెట్టాలనుకున్న వారు వెనక్కి పోయారు. ప్రస్తుతం నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మూడేళ్లలో నగర నిర్మాణం చేస్తామని ప్రకటించింది. ఇది ఎపికి తలమానికం అయ్యేలా చూడాల్సి ఉంది.

## రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణం

### 3వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాం
### మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ
### అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారాలోకేశ్ సమాధానం

అమరావతి,మార్చి3(సాక్ష్యం): రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణానికి రూ.3వేల కోట్లు అవసరం అవుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని



కాలేజీలు, స్కూళ్లలో 'ఈగల్' బృందాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల నేపథ్యంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధ్యానం ఇచ్చారు. స్కూళ్లలో ప్రహారీ నిర్మాణం, డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహారీ గోడను పూర్తిచేయాలంటే 3వేల కోట్లు అవుతుంది. మనబడి- మనభవిష్యత్తు, ఉపాధి హమీ కింద దశల వారీ చేపడుతాం. డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని కాలేజీలకు, పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్ టీచర్ మీటింగ్లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌళిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నాం. సాయత్రం సభ్యులతో ఓ సమావేశం పెట్టి 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. దీనికి ఓ ప్రత్యమ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం. అసంపూర్తిగా ఉన్న పనులన్ని పూర్తిచేస్తాం. 117 జీవోకు ప్రత్యమ్నాయంగా తీసుకువచ్చే జీవో ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతాం. నాడు నేడుపై ఆరోపణలు వచ్చాయి, నాణ్యత లేదన్నారు. దీనిపై రిపోర్టు తీసుకుని యాక్షన్ తీసుకుంటాం' అని మంత్రి లోకేశ్ చెప్పారు. 'రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌళిక సధుపాయాలకు శాంక్షన్ చేస్తున్నాం. సీసీ టీవీలు, లైటింగ్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేస్తాం. లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలి. డిప్యూటీ సీఎం ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో నాల్గవ ప్రశ్న వైసీపీ సభ్యులు అడిగారు. వారికి సమాధానం ఇస్తాను అని డిప్యూటీ స్పీకర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. టీవీలో అయినా సభ్యులు సమాధానం చూసుకుంటారని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ లో చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రశంసించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా చక్కగా సమాధానం చెప్పారన్నారు. తన నియోజక వర్గంలో స్కూళ్ల బయట షాపుల సమస్యకు ఎమ్మెల్యేలు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి బాగా చెప్పారని అన్నారు.

## చంద్రబాబు పాలన టిడిపికా...ప్రజలకా

### లోకేశ్‌ను సిఎం చేసే యత్నంలో బాబు
### మండిపడ్డ వైకాపా నేత తాటిపర్తి చంద్రశేఖర్

అమరావతి,మార్చి3(సాక్ష్యం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా?.. లేదా ప్రజలందరి కోసం పనిచేస్తారా? అని వైసీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి నిధులు మళ్లిస్తున్నారన్నారని, ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులుపెట్టి జైళ్లకు పంపిస్తున్నారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మంత్రి నిమ్మల మాటలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారని ఎమ్మెల్యే తాటిపర్తి పేర్కొన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ? 'చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అని టీడీపీ నేతలు డబ్బా కొడతారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారు. ఇంత ద్వేషాన్ని కడుపులో



పెట్టుకొని బాబు రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేస్తారా?. నేను రాజకీయాలు మాత్రమే చేస్తా.. సుపరిపాలన కాదు అన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. హోంమంత్రి మేము అనుకుంటే వైసీపీ నేతలు రోడ్ల మీద తిరగలేరు అన్నట్లుగా మాట్లాడుతారు. రాగ ద్వేషాలతో సీఎం, హోంమంత్రి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా? లేక ప్రజలందరి కోసం పనిచేస్తారా అని ప్రశ్నించారు. 'తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి సీఎం నిధులు మళ్లిస్తున్నారు. ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. గత వైసీపీ హయంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ వైస్ జగన్ పథకాలు అందించారు. ఈ వ్యాఖ్యలపై చంద్రబాబు క్షమాపణ చెప్పాలి.. లేకుంటే రాజీనామా చేయాలి. చంద్రబాబు వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాలి. వెలిగొండ ప్రాజెక్టుపై నిజాలు మాట్లాడే దమ్ము మీకుందా అని అన్నారు. మంత్రి నిమ్మల వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మాటలతో సరిపెడుతున్నారు. వెలిగొండ కోసం త్వరలో పాదయాత్ర చేస్తా' అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశాం
### ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం
### అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి సమాధానం

అమరావతి,మార్చి3(సాక్ష్యం):



కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉ ందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశామన్నారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు, ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్సఫార్మర్లు కొనుగోలు చేశారని, ఇక అలా లేకుండా చూస్తామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ఏపీ బ్జడెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి పలువురు సభ్యుల ప్రశ్నలపై మాట్లాడారు. ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉ ంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశాం. 22 వేల 709 కనెక్షన్‌లు రైతులకు ఇచ్చి వినియోగంలోకి తెచ్చాము. 69 వేల 70 కనెక్షన్‌లు పెండింగ్లో ఉంటే మరో 20 వేలు మంజూరుకు అనుమతి ఇచ్చాము. పగటిపూట వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. కేంద్రం ఇచ్చిన పీఎం కుసుమ్ అనే కార్యక్రమాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం చేపడుతుంది అనగానే.. నాలుగున్నర లక్షలు కనెక్షన్‌లకు అవకాశం ఇచ్చారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం. ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే పిర్యాదు చేసి వివరాలు ఇస్తే తప్పనిసరిగా కొత్తవి ఇస్తాం. అసైన్డ్ ల్యాండ్లకు దొంగ కనెక్షన్‌లు ఇస్తున్నారు, వాటిని రద్దు చేస్తాం. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా అల్యూమినియంతో వైరింగ్ చేయిస్తున్నాం. డిస్కంలకు మధ్య రేట్లలో అతరం లేకుండా చూస్తాం.. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేశారు, ఇక అలా లేకుండా చూస్తాం అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

# హ్యాట్రిక్ విజయాలతో జోష్ లో టీమ్ఇండియా

- ఆస్ట్రేలియాతో సమరానికి భారత్ సిద్ధం
- బలంగా టీమ్ఇండియా బ్యాటింగ్ విభాగం!
- తొలి సెమీఫైనల్‌లో ఇరుజట్లు అమీతుమీ
- పలు మార్పులతో బరిలోకి భారత్
- కేఎల్ రాహుల్‌ను ఉద్వాసన పలికే అవకాశం
- రిషబ్ పంత్‌కు అవకాశం ఇవ్వనున్న మేనేజ్మెంట్
- దుబాయ్ వేదికగా నేడు మ్యాచ్

ఐసీసీ టోర్నీల నాకౌట్ మ్యాచ్‌ల్లో ప్రధాన అడ్డంకిగా నిలిచే ఆస్ట్రేలియా జట్టుతో భారత్ మరోసారి సమరానికి సిద్ధమవుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్‌లో దుబాయ్ వేదికగా ఇరుజట్లు



అమీతుమీ తేల్చుకోనున్నాయి. గత రికార్డులు చూస్తూ టీమ్ఇండియాపై ఆస్ట్రేలియాదే పైచేయిగా ఉంది. ఐసీసీ ఈవెంట్ల నాకౌట్ మ్యాచ్‌ల్లో చివరిసారిగా 2011 ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై భారత్ నెగ్గింది. 2015 వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్, 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్, అదే ఏడాది వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ తుదిపోరులో కంగారూల చేతిలో టీమ్ఇండియా ఓటమిపాలైంది. ఈసారి బలమైన స్పిన్ బౌలింగ్‌తో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టాలని భారత్ యోచిస్తోంది. పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ వంటి ప్రధాన ఆటగాళ్లు లేకపోయినా ఈ టోర్నీలో ఆస్ట్రేలియా జట్టు బలంగానే కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌పై 350కిపైగా భారీ లక్ష్యాన్ని ఛేదించింది. గ్రూప్ స్టేజ్‌లో హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమ్ఇండియా జోష్ మీదుంది. న్యూజిలాండ్‌పై ఓ మోస్తరు లక్ష్యం నిర్దేశించి మరీ కివీస్‌ను ఓడించింది. టోర్నమెంట్‌కు ముందు జట్టులో ఐదుగురు స్పిన్నర్లను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు అదే స్పిన్ విభాగం జట్టుకు అండగా నిలుస్తోంది. దుబాయ్‌లోని స్లో పిచ్‌లపై మాస్టర్ స్ట్రోక్‌గా నిలుస్తోంది. ఈ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు దుబాయ్‌లోనే ఆడుతుండటం కూడా పిచ్ పరిస్థితులపై అవగాహన కలిగేలా చేసి టీమ్ఇండియాకు కలిసి వస్తోంది. న్యూజిలాండ్‌పై నలుగురు స్పిన్నర్లను ఆడించాలని తీసుకున్న నిర్ణయం భారత్‌కు అనుకూలాంశంగా మారింది. ఆ మ్యాచ్‌లో స్పిన్నర్లు 9 వికెట్లు పడగొట్టారు. వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లతో సత్తా చాటాడు. ఆస్ట్రేలియాతో జరిగే సెమీఫైనల్‌లో కూడా నలుగురు స్పిన్నర్లతో భారత్ బరిలోకి దిగుతుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది. ఆస్ట్రేలియా జట్టులో మాత్రం ఆడం జంపా ఒక్కడే స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ఉన్నాడు.

గ్లెన్ మ్యాక్స్‌వెల్, ట్రావిస్ హెడ్ పార్ట్‌టైమర్లుగా సేవలందించనున్నారు. ఆస్ట్రేలియా బౌలర్లు ఇంగ్లాండ్ బ్యాటర్లకు 352 పరుగులు, అఫ్గానిస్థాన్ బ్యాటర్లకు 273 పరుగులు సమర్పించుకున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్, శుభమన్ గిల్, కేఎల్ రాహుల్, హర్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాతో కూడిన భారత బ్యాటింగ్ విభాగం బలంగా కనిపిస్తోంది. ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్‌ను కట్టడి చేయడంపైనే భారత బౌలర్లు ప్రధానంగా దృష్టిసారించాల్సి ఉంది. మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి పేసర్లు లేకపోవడం వల్ల ఆ జట్టు ఫాస్ట్ బౌలింగ్ బలహీనంగా మారింది. వీరంతా గాయాల కారణంగా టోర్నీకి ముందే దూరమయ్యారు. స్పెన్సర్ జాన్స్, నాథన్ ఎల్లిస్, డ్వారిషూస్ ఉన్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో వారికి అనుభవం తక్కువ. అయితే ఆస్ట్రేలియాకు బ్యాటింగే ప్రధాన బలం. భారత్‌పై దూకుడుగా ఆడే ట్రావిస్ హెడ్ ఫామ్‌లోకి వచ్చాడు. మిడిలార్డర్‌లో లబుషేన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కేరీ అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లు. ఫామ్ లేక ఇబ్బంది పడిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా బ్యాట్ ఝుళిపించడం మొదలుపెట్టాడు. కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఫామ్‌తో సంబంధం లేకుండా ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరుగులు రాబట్టగలిగే క్లాస్ ఆటగాడు. ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆ రోజు ఎవరు బాగా ఆడితే వారికే విజయం వరిస్తుంది. ఇందుకు గత వన్డే ప్రపంచకప్ ఫైనలే ప్రత్యక్ష ఉదాహరణ. అప్పటివరకు వరుసగా పది మ్యాచుల్లో గెలిచి ఫైనల్‌కు వచ్చిన టీమ్ఇండియాను ఆసీస్ ఓడించింది. స్వదేశంలో జరిగినప్పటికీ భారత్ పరాజయం పాలైంది. ఐసీసీ టోర్నీలంటే పూర్తి శక్తిసామర్థ్యాలను ప్రదర్శించి ఆడటం ఆస్ట్రేలియా ప్రత్యేకత. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోవాలంటే ముందుగా ఆస్ట్రేలియా అనే అడ్డంకిని టీమ్ఇండియా అధిగమించాలి. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్స్‌కు ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. గ్రూప్ స్టేజ్‌లో అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో గాయపడిన ఆల్‌రౌండర్ మ్యాథ్యూ షార్ట్ రిప్లేస్‌మెంట్‌ను అనౌన్స్ చేసింది. సెమీఫైనల్‌లో షార్ట్ స్థానాన్ని 23ఏళ్ల కూపర్ కొనొలీ భర్తీ చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా ప్రకటించింది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ ఆల్‌రౌండర్ అయిన కూపర్ 2024లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అతడు ఇప్పటివరకూ 1 టెస్టు, 3 వన్డే, 2 టీ20 మ్యాచ్‌ల్లో ఆసీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. దుబాయ్ పిచ్ స్పిన్‌కు అనుకూలిస్తుండడం వల్ల ఆసీస్ కూపర్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కాగా, తొలి సెమీస్‌లో ఆస్ట్రేలియా, భారత్‌ను ఢీ కొట్టనుంది. ఇరుజట్ల మధ్య దుబాయ్ వేదికగా మార్చి 4న ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు చూడవచ్చు. ఓపెనింగ్ గురించి మాట్లాడుకుంటే, కెప్టెన్, వైస్ కెప్టెన్ జోడీ మరోసారి కనిపిస్తుంది. రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్ టీం ఇండియా తరపున ఓపెనింగ్‌లు చేయనున్నారు. ఆ తర్వాత, మూడవ స్థానంలో విరాట్ కోహ్లీ, నాలుగో స్థానంలో శ్రేయాస్ అయ్యర్ ప్లేయింగ్ ఎలెవన్‌లో భాగమవుతారు. ఈసారి, ఐదవ స్థానంలో మార్పు కనిపిస్తుంది. కేఎల్ రాహుల్‌ను తొలగించే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ సిరీస్ నుంచి అతనికి నిరంతర అవకాశాలు లభించాయి. కానీ, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతన్ని తొలగించి, రిషబ్ పంత్‌కు అవకాశం ఇవ్వవచ్చు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్లుగా ఆడుతున్నారు. కుల్దీప్ యాదవ్‌ను తొలగించే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను వికెట్లు తీసుకున్నాడు. కానీ, అతను చాలా ఖరీదైనవాడని నిరూపించుకున్నాడు. సెమీ-ఫైనల్స్‌కు అతన్ని తొలగించి, హర్షిత్ రాణా లేదా అర్షదీప్ సింగ్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. వరుణ్ చక్రవర్తి మూడో స్పిన్నర్‌గా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటాడు. న్యూజిలాండ్‌పై 5 వికెట్లు పడగొట్టడం ద్వారా, అతను జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఆ తర్వాత, మహ్మద్ షమీ కూడా ఆడుతున్నట్లు కనిపిస్తుంది.

**భారత తుది జట్టు(అంచనా)**
రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మహమ్మద్ షమీ/ హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.


**ఆస్ట్రేలియా జట్టు :** స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ కారీ, కూపర్ కొనొలి, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్నస్ లాబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, తన్వీర్ సంఘ, ఆడమ్ జంపా

**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. హ్యాట్రిక్ విజయాలతో గ్రూప్-ఏలో టాపర్‌గా నిలిచిన టీమిండియా.. మంగళవారం దుబాయ్ వేదికగా జరిగే తొలి సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ అనంతరం వన్డే ఫార్మాట్‌లో భారత్, ఆస్ట్రేలియా తొలిసారి తలపడుతున్నాయి. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి వన్డే ప్రపంచకప్ 2023 ఓటమికి బదులు తీర్చుకోవాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు గ్రూప్-బీలో ఒకే ఒక్క మ్యాచ్ గెలిచిన ఆసీస్.. వర్షం సాయంతో సెమీఫైనల్ బెర్త్ దక్కించుకుంది. ఇంగ్లండ్‌పై సంచలన విజయాన్నందుకున్న ఆసీస్ అఫ్గానిస్థాన్, సౌతాఫ్రికాతో జరగాల్సిన మ్యాచ్‌లు వర్షంతో రద్దయ్యాయి. దాంతో సరైన మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా ఆసీస్.. సెమీఫైనల్లో టీమిండియాను ఢీకొంటుంది. మరోవైపు ఆ జట్టుకు సీనియర్ ఆటగాళ్లు అయిన ప్యాట్ కమిన్స్, హజెల్ వుడ్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినీస్ అందుబాటులో లేరు. కానీ కుర్రాళ్లతో ఆ టీమ్ పటిష్టంగానే ఉంది. అంచనాల్లేకుండా బరిలోకి దిగి టీమిండియాకు షాకివ్వాలనే పట్టుదలతో ఉంది.**

## సెమీస్ లో టీమిండియా ఫేవరెట్ గా బరిలోకి దిగుతుంది

### ఒకే వేదికపై మ్యాచ్‌లు ఆడటం చాలా ప్లస్ పాయింట్
### దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయం

దుబాయ్ లో మంగళవారం జరిగే సెమీస్ లో టీమిండియా ఫేవరెట్ గా బరిలోకి దిగుతుందని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్




అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే ఈ వేదికపై మూడు మ్యాచ్ లు ఆడిన టీమిండియాకు అక్కడి పరిస్థితులపై అవగాహన ఉందని చెప్పుకొచ్చాడు. భద్రతా కారణాల వల్ల టీమిండియా.. మెగా టోర్నీలో హైబ్రీడ్ మోడల్లో ఆడుతోంది. దుబాయ్ లోనే మూడు లీగ్ మ్యాచ్ లు ఆడిన భారత్.. ఆసీస్ తో సెమీస్ కు కూడా అక్కడే ఆడనుంది. ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ మ్యాచ్ ను కూడా దుబాయ్ లోనే ఆడుతుంది. ఈ నేపథ్యంలో ఒకే వేదికపై మ్యాచ్ లు ఆడనుండటంతో టీమిండియాకు అది లాభదాయకంగా మారిందని గావస్కర్ చెప్పుకొచ్చాడు. మెగాటోర్నీలో భారత్ మాత్రమే మూడింటికి మూడు గెలిచి అజేయంగా నిలిచింది. ఈ క్రమంలో సెమీస్ లో అడుగుపెట్టి, ఆసీస్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇక ఈ సెమీస్ కు మ్యాచ్ కు ముందు భారత్ కు గావస్కర్ ఒక సలహా ఇచ్చాడు. ఈ పిచ్ పై టాస్ గెలిస్తే ఛేజ్ చేయాలని టీమిండియాకు గావస్కర్ సూచించాడు. ప్రత్యర్థి జట్టులో నాణ్యమైన స్పిన్నర్లు పెద్దగా లేరని, అలాగే వారి ప్రీమియర్ బౌలర్లు కూడా అందుబాటులో లేరని గుర్తు చేశాడు. కెప్టెన్ పాట్ కమిన్స్, జోష్ హేజిల్ వుడ్, మిషెల్ స్టార్క్ గాయాలతో మెగాటోర్నీకి దూరమయ్యారు. వీళ్ల స్థానంలో అంతగా అనుభవం లేని ముగ్గురు పేసర్లు ఆడుతున్నారు. ఆడం జంపా రూపంలో మాత్రమే వారికి ఒక స్పిన్నర్ అందుబాటులో ఉన్నాడు. దీంతో ముందుగా బౌలింగ్ చేసి ఛేజ్ చేస్తేనే భారత్ కు లాభిస్తుందని పేర్కొన్నాడు. ఇక న్యూజిలాండ్ తో మ్యాచ్ లో ఆడిన జట్టుతోనే సెమీస్ లో బరిలోకి దిగాలని సూచించాడు. టీమిండియాతో జరిగిన మ్యాచ్ లో 250 పరుగుల ఛేదన అసాధ్యమేమీ కాదని, భారత స్పిన్నర్లు రాణించి, జట్టుకు విజయాన్ని అందించారని గావస్కర్ గుర్తు చేశాడు. స్పిన్నర్లకు తొలుత మద్దతు లభించలేదని, రోలింగ్ చేశాక, లభించిన సపోర్టుతో స్పిన్నర్లు చెలరేగి పోయారని ప్రశంసించాడు. ఇక సెమీస్ కు జట్టులో మార్పులేమీ చేయవద్దని సూచించాడు. ఐసీసీ చాంపియన్స్ టోర్నీ ముగింపు దశకు వచ్చింది. కేవలం మూడు మ్యాచ్ లు మాత్రమే మిగిలి ఉన్నాయి. మంగళవారం దుబాయ్ లో ఆసీస్ తో టీమిండియా, బుధవారం సౌతాఫ్రికాతో న్యూజిలాండ్ తలపడనున్నాయి. ఫైనల్ మ్యాచ్ ఆదివారం (మార్చి 9న) జరుగుతుంది. 2002, 2013లో రెండుసార్లు మెగాటోర్నీని నెగ్గిన టీమిండియా.. 2017 ఫైనల్లో మాత్రం పాకిస్థాన్ చేతిలో ఓడిపోయింది. ఇందుకు ప్రతీకారంగా ఈ ఎడిషన్ లో జరిగిన లీగ్ మ్యాచ్ లో 6 వికెట్లతో ఓడించి, ఏకంగా టోర్నీ నుంచే సాగనంపింది. ఈసారి కప్పు కొట్టి మూడోసారి ఈ టోర్నీని నెగ్గిన తొలి కంట్రీగా ఆవిర్భవించాలని భారత్ భావిస్తోంది.

## కేకేఆర్ కెప్టెన్‌గా రహానే..





### వైస్ కెప్టెన్‌గా వెంకటేశ్ అయ్యర్
### అధికారిక సోషల్ మీడియాలో కేకేఆర్ వెల్లడి

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) తమ కెప్టెన్‌గా వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానేను నియమించింది. గత సీజన్‌లో కేకేఆర్‌ను నడిపించిన శ్రేయస్ అయ్యర్.. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలానికి ముందు జట్టును వీడటంతో కొత్త కెప్టెన్‌ను ప్రకటించాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే సీనియర్ ప్లేయర్ అయిన రహానేకు జట్టు పగ్గాలను అప్పగించిన కేకేఆర్.. వెంకటేశ్ అయ్యర్‌కు వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ఈ విషయాన్ని కేకేఆర్ సోమవారం తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో వెల్లడించింది. వెంకటేశ్ అయ్యర్‌ను భవిష్యత్తు సారథిగా నియమించాలనే ఉద్దేశంతోనే వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కట్టబెట్టినట్లు తెలుస్తోంది. కేకేఆర్ కెప్టెన్‌గా రింకూ సింగ్‌ను నియమిస్తారని ప్రచారం జరిగినా.. మేనేజ్‌మెంట్ అనుభవానికే ప్రాధాన్యత ఇచ్చింది. టీమిండియాకు దూరమైనా.. దేశవాళీ క్రికెట్‌లో ముంబై సారథిగా రహానే సత్తా చాటుతున్నాడు. గతేడాది రంజీ ట్రోఫీతో పాటు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలను రహానే సారథ్యంలోనే ముంబై గెలిచింది. కేకేఆర్ తాజా ప్రకటనతో ఢిల్లీ క్యాపిటల్స్ మినహా అన్ని జట్ల సారథులు ఎవరో తేలిపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్ లేదా అక్షర్ పటేల్‌లో ఒకరిని కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో బరిలోకి దిగే కొత్త జెర్సీని కూడా కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆవిష్కరించింది. మూడు టైటిళ్లు గెలిచామనే విషయం తెలియజేసేలా జెర్సీపై మూడు స్టార్లకు చోటు కల్పించింది. జెర్సీ ఆవిష్కరణకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. 'కేకేఆర్ మూడు టైటిళ్లు గెలిచిందనే విషయాన్ని తెలియజేసేలా జెర్సీపై మూడు స్టార్లు కేటాయించాం. మే 27, 2012, జూన్ 1, 2014, మే 26, 2024న మేం టైటిళ్లు సాధించాం. మిథున రాశి రోజునే ఈ ఫలితాలు వచ్చాయి. గతేడాది గెలిచిన టైటిల్ మమ్మల్ని మళ్లీ అగ్రస్థానానికి చేర్చింది. ఈసారి కూడా అదే ఉత్సాహాన్ని కొనసాగిస్తాం. మూడు టైటిళ్లకు కర్బో, లోర్బో, జీత్బో అని పేరు పెట్టాం. బెంగాలీ పదాలైన వీటికి ప్రదర్శన, పోరాటం, విజయం అని అర్థం. ఛాంపియన్ వారసత్వాన్ని కొనసాగించేందుకు స్ఫూర్తిగా ఈ పదాలు నిలుస్తాయి.'అని కేకేఆర్ అధికారి బిందా దే తెలిపారు.

## అక్షర్, శ్రేయస్‌ల వల్లే గెలిచాం

### ఈ ఇద్దరిది అసాధారణ పార్ట్‌నర్‌షిప్
### టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ



అక్షర్ పటేల్, శ్రేయస్ అయ్యర్‌ల అద్భుత భాగస్వామ్యంతోనే విజయం సాధించామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. కీలకమైన దశలో ఈ ఇద్దరూ అసాధారణ పార్ట్‌నర్‌షిప్‌తో పోరాడే లక్ష్యాన్ని అందించారని కొనియాడాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన టీమిండియా 44 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన రోహిత్ శర్మ.. అక్షర్ పటేల్, శ్రేయస్ అయ్యర్ పోరాడే లక్ష్యాన్ని అందిస్తే.. బౌలర్లు తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపాడు.'ఈ మ్యాచ్ గెలిచి గ్రూప్-ఏ టాపర్‌గా నిలవడం మాకు చాలా ముఖ్యం. న్యూజిలాండ్ అద్భుతమైన జట్టు. ఇటీవల కాలంలో ఆ టీమ్ మెరుగైన ప్రదర్శన చేస్తోంది. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత అక్షర్ పటేల్-శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన భాగస్వామ్యంతో పోరాడే లక్ష్యాన్ని అందించారు. మాకు క్వాలిటీ బౌలర్లు ఉండటంతో ఆ లక్ష్యాన్ని కాపాడుకోగలమనే ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగాం. వరుణ్ చక్రవర్తి భిన్నమైన బౌలర్. అతను ఏం చేయగలడనే ఉద్దేశంతోనే ఈ రోజు అతన్ని ఆడించాం. అయితే అతని అద్భుత ప్రదర్శనతో టీమ్ కాంబినేషన్ తలనొప్పిగా మారింది. తదుపరి మ్యాచ్‌కు ఏం చేయాలో మేం ఆలోచించాలి. వరుణ్ చక్రవర్తి బంతులను అంచనా వేయడం చాలా కష్టం. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మూమెంటమ్ చాలా కీలకం. అందుకే గెలుపు కోసమే ప్రయత్నించాం. తప్పిదాలు జరగడం సహజం. కానీ వాటిని వీలైనంత త్వరగా సరిదిద్దుకోవడం ముఖ్యం. ఆస్ట్రేలియాతో సెమీఫైనల్ మంచి గేమ్ కానుంది. ఐసీసీ టోర్నీల్లో ఆసీస్‌కు మంచి రికార్డ్ ఉంది. మేం పరిస్థితులను మాకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తాం. ఆ రోజు ఏం చేయాలనేదానిపై మాత్రమే ఫోకస్ పెడుతాం. ఈ మ్యాచ్ కోసం మేం ఉత్సాహంగా ఉన్నాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్(98 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 79) హాఫ్ సెంచరీతో రాణించగా.. అక్షర్ పటేల్(61 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 42), హార్దిక్ పాండ్యా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45) కీలక ఇన్నింగ్స్ ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ(5/42) ఐదు వికెట్లు తీయగా.. కైల్ జెమీసన్, విల్ రూర్కీ, మిచెల్ సాంట్నర్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీసారు. అనంతరం న్యూజిలాండ్ ఓవర్లలో 45.3 ఓవర్లలో 205 పరుగులకే కుప్పకూలింది. కేన్ విలియమ్సన్(120 బంతుల్లో 7 ఫోర్లతో 81) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. వరుణ్ చక్రవర్తి(5/42) ఐదు వికెట్లతో చెలరేగగా.. కుల్దీప్ యాదవ్(2/56) రెండు వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు.

## మారని పాకిస్థాన్ ఆటగాళ్ల వక్ర బుద్ధి

### కోహ్లీపై మొహ్సిన్ ఖాన్ దురుసు వ్యాఖ్యలు
### బాబర్ ఆజమ్ ముందు కోహ్లీ జీరో అంటూ వ్యాఖ్యలు

ఛాంపియన్స్ ట్రోఫీలో ఘోరంగా ఓడినా పాకిస్థాన్ ఆటగాళ్ల బుద్ధి మాత్రం మారడం లేదు. తాజాగా టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీపై ఆ దేశ మాజీ క్రికెటర్ మొహ్సిన్ ఖాన్ నోరు పారేసుకున్నారు. బాబర్ ఆజమ్‌తో పోల్చొద్దని .. కోహ్లీ జీరో అని వ్యాఖ్యనించాడు. బాబర్ గణాంకాలతో కోహ్లీకి పోలికా? అని ప్రశ్నించాడు. ఇలాంటి విషయాల గురించి చర్చించడం దండగ అన్నాడు. ప్రస్తుతం పాక్ క్రికెట్ గురించి చర్చించాలి. మన జట్టుకు ప్రణాళికలు, వ్యూహాలు, జవాబుదారీతనం లేవు. తిరిగి గాడిన పడాలని పేర్కొన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ ఆట తీరుపై ఆ దేశ క్రికెట్ మాజీలు మండిపడ్డారు. ముఖ్యంగా బాబర్ ఆజమ్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు, కోచ్‌లు అతని పేలవమైన ప్రదర్శనపై విలపించారు. అయితే అందుకు భిన్నంగా మొహ్సిన్ ఖాన్ ఆశ్చర్యకరమైన ప్రకటన చేస్తూ, బాబర్ ఆజంతో పోలిస్తే విరాట్ కోహ్లీ ఏమీ కాదని నొక్కి చెప్పాడు. కోహ్లీ సున్న అంటూ ఎద్దేవా చేశాడు. మరోవైపు, పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఇంతిఖాబ్ ఆలం కూడా బాబర్ ఆజమ్ ను ఓపెనర్‌గా పంపినందుకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ను తీవ్రంగా విమర్శించారు. ఆజమ్ ఓపెనర్ కాదు. నంబర్ 3 బ్యాటింగ్ లైనప్ కి అతను వెన్నెముక, మీరు ఆ స్థానంలో బాబర్ ను పంపించే ఉంటే బాగుంటుంది. అతను ఖచ్చితంగా సెంచరీ కొట్టేవాడని అన్నాడు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో టీమిండియా ఘనవిజయం సాధించింది. ఈ టోర్నీకి ముందు కాస్త ఇబ్బంది పడిన విరాట్ కోహ్లీ.. ఈ మ్యాచ్ తో మంచి ఫామ్ లోకి వచ్చాడు. ఈ మ్యాచ్ లో కోహ్లీ ఆటను విదేశీ ఆటగాళ్లు సైతం ఫిదా అయిపోయారు. అలాంటిది మొహ్సిన్ ఖాన్ విమర్శలు చేయడం సిగ్గుచేటని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఇవే తగ్గించుకుంటే మంచిదంటూ సూచిస్తున్నారు.

# 'బాహుబలి', 'కాంతార' తరహాలో ప్రేక్షకులకు 'కింగ్స్టన్' ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది

హీరో, సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ ఇంటర్వ్యూ

సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా 'కింగ్స్టన్'. జి స్టూడియోస్ సంస్థతో కలిసి ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ పతాకం మీద ఆయన ప్రొడ్యూస్ చేశారు. నిర్మాతగా జీవి ప్రకాష్ కుమార్ తొలి చిత్రమిది. గంగా ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ శుక్రవారం మార్చి 7వ తేదీన విడుదల కానుంది. ఈ సందర్భంగా జీవి ప్రకాష్ కుమార్ హైదరాబాద్ వచ్చారు. తెలుగు మీడియాతో ఆయన ముచ్చటించారు. ఆయన ఇంటర్వ్యూ విశేషాలు...

హాయ్ జీవి ప్రకాష్ గారు... వెల్కమ్ టు హైదరాబాద్!
థాంక్యూ అండి. కింగ్స్టన్ ప్రమోషన్స్ కోసం హైదరాబాద్ రావడం నాకు సంతోషంగా ఉంది.

విడుదలకు ఇంకొన్ని రోజులే ఉంది... నెర్వస్ ఫీల్ అవుతున్నారా?
సాధారణంగా ప్రతి సినిమా విడుదలకు ముందు ఉంటుంది. 'ఓహ్... ఇంకా విడుదలకు నాలుగు రోజులే ఉంది. విడుదలకు మూడు రోజులే ఉంది' అనిపిస్తూ ఉంటుంది.

'కింగ్స్టన్'లో మీరు హీరోగా నటించడంతో పాటు ప్రొడ్యూస్ చేశారు. ముందు నుంచి ప్రొడ్యూస్ చేయాలనుకున్నారా? కథ నచ్చి ప్రొడ్యూస్ చేశారా?
ప్రొడక్షన్ చేయాలని కొన్ని రోజులుగా అనుకుంటున్నాను. కింగ్స్టన్ కథ విన్న తర్వాత నచ్చింది. జి స్టూడియోస్ సంస్థతో కలిసి చేశా. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఇప్పటి వరకు ఇటువంటి సినిమా రాలేదు. 'కింగ్స్టన్'ను ఫ్రాంచైజీలా చేయాలని అనుకుంటున్నాం. మా దగ్గర నాలుగు పార్టుల వరకు కథ రెడీగా ఉంది.

'కింగ్స్టన్' కథ ఏమిటి? ఇది ఏ జోనర్ సినిమా అని చెప్తారు?
సముద్ర తీరం పక్కన ఒక ఊరు ఉంటుంది. ఆ ఊరిలో జాలరి పాత్ర చేశాను. సాధారణంగా జాలర్లు అందరూ సముద్రంలో వేటాడడానికి వెళతారు. అయితే ఆ ఊరి ప్రజలు ఎవరూ సముద్రంలోకి వెళ్లరు. ఆ ఊరికి ఒక శాపం ఉంటుంది. అది ఏమిటి? అనేది సినిమాలో చూడాలి. శాపాన్ని ఎదిరించాలని హీరో సముద్రంలోకి వెళ్తాడు. అక్కడ ఏం జరిగిందనేది సినిమా. ఇండియాలో ఫస్ట్ సీ అడ్వెంచర్స్ థ్రిల్లర్ సినిమా ఇది. సముద్రంలోకి వెళ్ళిన తర్వాత హీరోలకు జాంబీలో ఎదురవుతారు. అలాగే ఆత్మలు కూడా ఉంటాయి. ప్రేక్షకులకు ఇది ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

ఇందులో అండర్ వాటర్ సీక్వెన్సుల కోసం ట్రైనింగ్ తీసుకున్నారట!
నాలుగు రోజుల పాటు అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్ కోసం నేను ట్రైనింగ్ తీసుకున్నాను. ఒకసారి నీటిలోకి వెళ్ళిన తర్వాత మూడు నిమిషాలు పైకి రావడానికి ఉండదు. శ్వాసను ఎలా ఆపాలి? అనే దాంతో పాటు యాక్షన్ కోసం ట్రైనింగ్ తీసుకున్నాను. ఒకసారి నీటిలో ఉన్నప్పుడు వన్ మోర్ టేక్ అనేవారు. అప్పుడు ఇంకా ఇబ్బందిగా ఉండేది.

హీరోగా ఇప్పటివరకు మీరు చేసిన సినిమాలలో శారీరకంగా మిమ్మల్ని ఎక్కువ కష్టపెట్టిన సినిమా ఇదే అనుకోవాలా?
అవును. షిప్ మీద యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ చేసేటప్పుడు తడి తడిగా ఉంటుంది కనుక జారిపోయేది. ఒక్కోసారి ఒక్క షాట్ చేసిన తర్వాత వేలు లేదా కాళ్ళ మీద గాయాలు అయ్యేవి. బ్యాండేజ్ కట్టుకుని మళ్లీ షూటింగ్ చేసేవాడిని. అయితే యాక్షన్ సీక్వెన్స్ అన్ని బాగా వచ్చాయి.

టెక్నికల్ పరంగా సినిమా చేసేటప్పుడు ఏదురైన సవాళ్లు ఏంటి?
ఇండియాలో ఇప్పటివరకు ఇటువంటి సినిమా రాలేదు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నీరవ్ షా మూడు రోజుల పాటు టెస్ట్ షూటింగ్ చేశారు. ఆ తర్వాత గోకుల్ బినోయ్ సినిమా మొత్తం చేశారు. ఒక బోటు మీద ఆర్టిస్టులు ఉంటే మరొక బోటు మీద కెమెరా ఉండేది. అలాగే కొన్ని మినియేచర్ సెట్స్ కూడా వేశాం. సినిమా విడుదలైన తర్వాత హాలీవుడ్ సైతం ఆశ్చర్యపోతుంది. వీళ్ళు ఈ సినిమా ఎలా చేశారని తప్పకుండా అడుగుతారు.

'బ్యాచిలర్' సినిమాలో మీరు దివ్య భారతితో కలిసి నటించారు. మళ్లీ ఈ సినిమా చేశారు. ఆవిడ గురించి!?
జీ స్టూడియోస్ సంస్థతో కలిసి ఈ సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాం. ఆ తర్వాత హీరోయిన్ ఎవరైతే బాగుంటుందని డిస్కషన్ వచ్చింది. మంచి కాంబినేషన్ అయితే బాగుంటుందని జీ స్టూడియోస్ సంస్థ కూడా దివ్యభారతి పేరు సజెస్ట్ చేశారు. సినిమాలో ఆ అమ్మాయి యాక్షన్ సీక్వెన్స్ చేసింది. కింగ్స్టన్ తర్వాత ఆమెకు మంచి పేరు వస్తుంది.

మీ సినిమాలకు మీరే మ్యూజిక్ చేస్తుంటారు. మీ సినిమాల కోసం స్పెషల్ వర్క్ ఏమైనా చేస్తారా?
నేను హీరోగా నటించే సినిమాలు కంటే బయట సినిమాలకు మంచి మ్యూజిక్ ఇస్తానని అందరూ చెబుతారు. కథను బట్టి సంగీతం ఇస్తున్నా. నా సినిమాల కోసం అంటూ స్పెషల్ వర్క్ ఏమీ చేయను. ఈ సినిమా కోసం కొత్త తరహా సౌండ్ కొన్ని వినిపించే ప్రయత్నం చేశా. హ్యారీ పాటర్, పైరేట్స్ ఆఫ్ ద కరేబియన్ వంటి ఫాంటసీ సీ ఫిలిమ్స్ హాలీవుడ్ ప్రొడ్యూస్ చేసింది. ఇది మన సినిమా కాబట్టి ఆ మ్యూజిక్ రిఫరెన్స్ ఏమీ లేకుండా మన సౌండ్ వినిపించాం.

హీరోగా 25 సినిమాలు... సంగీత దర్శకుడిగా 100 సినిమాలు... ఒకేసారి ఈ మైలురాయి చేరుకోవడం ఎలా ఉంది? రెండిటినీ ఎలా బాలన్స్ చేస్తున్నారు?
సంతోషంగా ఉంది. 'ప్రేమ కథా చిత్రం' తమిళ రీమేక్ 'డార్లింగ్'తో హీరోగా పరిచయం అయ్యా. అప్పటినుంచి సినిమాలు చేస్తూ ఉన్నా. తమిళంలో మంచి మంచి విజయాలు వచ్చాయి. ఒక షెడ్యూల్ ప్రకారం పని చేసుకుంటా. యాక్టింగ్, మ్యూజిక్ ఈ రెండిటికి ప్రాపర్ టైం కేటాయిస్తా. ఒకసారి షెడ్యూల్ మిస్ అయినా ప్లాన్ బి ఉంటుంది. సో... ప్రాబ్లం ఏమీ లేదు. దీపావళికి తెలుగులో 'లక్కీ భాస్కర్', తమిళంలో 'అమరన్' సినిమాలు విడుదల అయ్యాయి. ఆ రెండిటికి నేనే సంగీతం అందించా. ఆ రెండు చిత్రాలకు నాకు మంచి పేరు వచ్చింది.


మీరు హీరోలుగా నటించే సినిమాలే ప్రొడ్యూస్ చేస్తారా? బయట సినిమాలు కూడా ప్రొడ్యూస్ చేస్తారా?
మంచి కథ దొరికితే ఇతర హీరోలతో కూడా సినిమాలు ప్రొడ్యూస్ చేయడానికి రెడీ. కింగ్స్టన్ తర్వాత సెల్వ రాఘవన్ గారి దర్శకత్వంలో ఒక సినిమా ప్రొడ్యూస్ చేస్తున్నా. ఆ కథ చదివిన తర్వాత నాకు విపరీతంగా నచ్చింది. నేను ప్రొడ్యూస్ చేయవచ్చా అని ఆయనను అడిగా. నేను హీరోగా నటించే సినిమాలు మాత్రమే ప్రొడ్యూస్ చేయాలని రూల్ ఏమీ పెట్టుకోలేదు.

తెలుగులో అవకాశం వస్తే చేస్తారా? ఇప్పటి వరకు తెలుగు నుంచి మీకు అవకాశాలు ఏమీ రాలేదా?
'దసరా' సినిమాలో నాని కాకుండా మరొక పాత్రకు నన్ను అడిగారు. అయితే రెండు వారాలలో షూటింగ్ ఉందని చెప్పారు. డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో ఆ సినిమా చేయలేకపోయా. మంచి కథ వస్తే తెలుగులో సినిమా చేయడానికి నేను రెడీగా ఉన్నాను.

సంగీత దర్శకుడిగా సినిమా చేసేటప్పుడు ఇందులో నేను హీరోగా నటిస్తే బాగుండేది అని ఎప్పుడైనా అనిపించిందా?
లేదు. నేను స్పిరిచువల్ పర్సన్. నాకు రాసిపెట్టి ఉన్నది నా దగ్గరికి వస్తుందని నమ్ముతాను. ఇతరుల ప్లేట్ వైపు చూడను.

ఒకవైపు సినిమాలతో బిజీగా ఉన్నారు. వ్యక్తిగత జీవితంలో మీకంటూ టైం ఉంటుందా?
చాలా ఉంటుందండి. అందుకు ప్రాబ్లం ఏమీ లేదు. షూటింగ్ లేని టైంలో ఉదయం 9 గంటలకు నిద్ర లేస్తా. వర్కౌట్స్ అవి చేసుకుని మ్యూజిక్ పనులు మొదలుపెడతా. షూటింగ్ ఉంటే ఎర్లీగా నిద్ర లేస్తా.

చివరగా 'కింగ్స్టన్' సినిమా గురించి ప్రేక్షకులకు ఏం చెప్తారు?
'బాహుబలి' ప్రేక్షకులను ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకువెళ్లింది. అలాగే 'కాంతార' సినిమా ప్రేక్షకులను స్పిరిచువల్ వరల్డ్ లోకి తీసుకు వెళ్లింది. మా 'కింగ్స్టన్' సినిమా కూడా ప్రేక్షకులను ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకు వెళ్తుంది. హాలీవుడ్ దర్శక నిర్మాతలు వాళ్ల కథలను చెబుతున్నారు. మేం 'కింగ్స్టన్' ద్వారా మన అమ్మమ్మలు, బామ్మలు చెప్పిన కథలను తెరపైకి తీసుకు వస్తున్నాం.



## "కింగ్ డమ్" సినిమా సెట్ లో డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి బర్త్ డే సెలబ్రేషన్స్

యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి బర్త్ డే సెలబ్రేషన్స్ ను "కింగ్ డమ్" సినిమా సెట్ లో జరిపారు. హీరో విజయ్ దేవరకొండ, సినిమా టీమ్ మెంబర్స్ ఈ సెలబ్రేషన్స్ లో పార్టిసిపేట్ చేశారు. హీరో విజయ్ దేవరకొండ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. "కింగ్ డమ్" సినిమా షూటింగ్ లో ప్రతి రోజూ ఎంజాయ్ చేశామని, ఒక గొప్ప కథను



ప్రేక్షకులకు చెప్పబోతున్నామని విజయ్ దేవరకొండ తన ట్వీట్ లో పేర్కొన్నారు. "కింగ్ డమ్" చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా మే 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## "సంతాన ప్రాప్తిరస్తు" టీజర్ చూసి హిలేరియస్ గా ఎంజాయ్ చేసిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా



అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ సినిమాలతో గ్రేటెస్ట్ డైరెక్టర్స్ సరసన చేరిపోయారు సందీప్ రెడ్డి వంగా. బాలీవుడ్ బాక్సాఫీస్ ను తన సినిమాలతో షేక్ చేస్తున్నాడు. సందీప్ రెడ్డి సినిమాలు సీరియస్ టోన్ లో ఉంటాయి. యాక్షన్, వయలెంట్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంటాయి. స్వతహాగా సందీప్ రెడ్డి కూడా ఎక్కువగా నవ్వడు, సీరియస్ గా కనిపిస్తుంటాడు. తన సినిమాల్లో హీరోల క్యారెక్టర్స్ ను రిఫ్లెక్ట్ చేసేలా సందీప్ రెడ్డి ఉంటాడు. అలాంటి సందీప్ రెడ్డి వంగాను బాగా నవ్వించిందేంటి అనేది ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్ చూసి సందీప్ రెడ్డి వంగా హిలేరియస్ గా ఎంజాయ్ చేశారు. ఈ టీజర్ లో డైరెక్టర్, యాక్టర్ తరుణ్ భాస్కర్ చేసిన జాక్ రెడ్డి క్యారెక్టర్ సందీప్ రెడ్డిని ఎంటర్ టైన్ చేసింది. "సంతాన ప్రాప్తిరస్తు" టీజర్ ఈ నెల 4వ తేదీ ఉదయం 11.07 నిమిషాలకు రిలీజ్ కాబోతోంది.

"సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్ చూసిన సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ – టీజర్ ప్రామిసింగ్ గా ఉంది, "సంతాన ప్రాప్తిరస్తు" మంచి ఎంటర్ టైనింగ్ మూవీలా అనిపిస్తోంది. తరుణ్ భాస్కర్ జాక్ రెడ్డిగా నవ్వించాడు. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం సొసైటీలో యంగ్ కపుల్స్ ఎదుర్కొంటున్న ఓ ప్రధాన సమస్యను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి & అనంతిక సనీల్‌కుమార్ '8 వసంతాలు' బ్యూటిఫుల్ లవ్ మెలోడీ 'అందమా అందమా' సాంగ్ రిలీజ్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'అందమా అందమా'ను విడుదల చేసి మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. సోల్ ఫుల్ నెంబర్స్ కి పాపులరైన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక అందమైన లవ్ మెలోడీని స్వరపరిచారు, ఇది ఒక యువకుడి మనసుని దోచుకున్న అమ్మాయి పట్ల అతని అనురాగాన్ని ప్రజెంట్ చేస్తోంది. విన్నవెంటనే కనెక్ట్ అయ్యే ఈ పాట ఆడియన్స్ ని కట్టిపడేసింది.

మెలోడిక్ అకౌస్టిక్ గిటార్ సోల్ ఫుల్ టచ్ తీసుకొచ్చింది. ప్రతి వాయిద్యం లవ్ ఎమోషన్ డెప్త్ ప్రజెంట్ చేస్తోంది. వనమాలి రాసిన సాహిత్యం కవితాత్మకంగా వుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్, ఆవాని మల్హార్‌తో కలసి మెస్మరైజింగ్ గా ఈ పాటని ఆలపించారు. హను రెడ్డి, అనంతిక బ్యూటీఫుల్ కెమిస్ట్రీ షేర్ చేసుకున్నారు. విజువల్స్ పాటలానే ఆకట్టుకున్నాయి.నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతమైన కథనంతో ఆకట్టుకుం టుంది. నిర్మాతలు త్వరలో సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేస్తారు.



## "చిచ్చర పిడుగు" మిథున్ చక్రవర్తి

తెలుగు-తమిళ "లవ్ స్టోరీ బిగిన్స్"

తెలుగు మూలాలు కలిగిన 21 ఏళ్ల తమిళ చిచ్చర పిడుగు మిథున్ చక్రవర్తి హీరో కమ్ డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ గా తమిళ – తెలుగు భాషల్లో "లవ్ స్టోరీ బిగిన్స్" చిత్రం మొదలైంది. వర్మ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై... ప్రేమలోని కొత్త కోణాన్ని సరికొత్తగా ఆవిష్కరిస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మిథున్ సరసన వర్ష – శ్వేత నటిస్తున్నారు. ఈ చిత్రం కోసం హీరో-హీరోయిన్లపై చిత్రీకరించిన "వస్తావా" అనే గీతాన్ని హైద్రాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆవిష్కరించారు. అమర్ గీత్ సంగీత సారధ్యంలో శివమణి రాసిన ఈ పాటను.. భవదాయిని నాగరాజ్, విద్యుత్ శ్రీనివాస్, థామస్ చిరమేల్ అలెగ్జాండర్ ఆలపించారు. ఇదే పాటను దుబాయి నుంచి కూడా విడుదల చేయడం విశేషం.

పాట విడుదల అనంతరం యువ సంచలనం మిథున్ చక్రవర్తి మాట్లాడుతూ..."చిన్నప్పటినుంచి సినిమాలే లోకంగా పెరిగాను. సినిమాలే నా జీవితం అని ఫిక్సయిపోయాను. నా జీవితంలో జరిగిన యదార్ధ సంఘటనల ఆధారంగా... బోలెడు వినోదానికి రవ్వంత సందేశం జోడించి రూపొందిస్తున్న "లవ్ స్టోరీ బిగిన్స్" ప్రేమ చిత్రాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది" అన్నారు. "లవ్ స్టోరీ బిగిన్స్" చిత్రంలో నటించే అవకాశం లభించడం పట్ల హీరోయిన్లు వర్ష, శ్వేత హర్షం వ్యక్తం చేశారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు దుబాయిలో షూటింగ్ జరుపుకునే "లవ్ స్టోరీ బిగిన్స్" ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



## ప్రభాస్ సరసన నటించనున్న భాగ్యశ్రీ బోర్సే

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ



ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756